
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 05, జనవరి 2026 16 పేజీలు





## బియ్యం సేకరణలో అంతులేని జాప్యం

2లో...

- మిల్లుల్లో పేరుకుపోతున్న సీఎంఆర్ నిల్వలు
- పార్ బాయిల్డ్ తీసుకునేందుకు కేంద్రం నిరాకరణ
- 2024 ..25 రబీ బియ్యం ఫిబ్రవరి లోపు అప్పగించాల్సిందే
- రా రైస్ వైపై మొగ్గు చూపుతున్న అధికారులు
- ఆర్థిక సంక్షోభంలోకి పార్ బాయిల్డ్ మిల్లులు
- చేతిలో పనులు లేక వెళ్ళిపోతున్న కార్మికులు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం




# గందరగోళంగా ఓటర్ల.. విభజన

స్థానిక సంస్థల ఎన్నికలను సమీపిస్తున్న నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల విభజన ప్రక్రియ తీవ్ర గందరగోళానికి దారి తీసింది. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు వార్డుల్లో నమోదు కావడం, ఒకే ఇంటి నంబర్‌కు చెందిన ఓట్లు భిన్నమైన వార్డుల్లో ఉండటం వంటి అనేక లోపాలు వెలుగుచూశాయి. దీంతో ఆశావాహులు, రాజకీయ పార్టీలు, ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 19 మున్సిపాలిటీలో నకిరేకల్ మున్సిపాలిటీ మినహా మిగిలిన 18 మున్సిపాలిటీల పరిధిలోని 407 వార్డులో ఎన్నికల నిర్వహించేందుకు అధికారులు కసరత్తును ముమ్మరం చేశారు. యాదాద్రి జిల్లాలో 6 మున్సిపాలిటీ పరిధిలో 104 వార్డు స్థానాలకు,సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీ పరిధిలో 141 వార్డు స్థానాలకు, నల్గొండ జిల్లాలో 8 మున్సిపాలిటీల పరిధిలో 171 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు.

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

- వేర్వేరు వార్డుల్లో ఓట్లు నమోదు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ఆశావాహులు
- భారీ స్థాయిలో ఫిర్యాదులు
- ఓటర్ల విభజనలో అనేక ఆరోపణలు
- ముగిసిన అభ్యంతరాల స్వీకరణ
- విచారణలో నిమగ్నమైన ఎన్నికల అధికారులు

ఇది ఇలా ఉండగా ఇప్పటికే ఓటర్ల జాబితా విడుదల చేస్తే అందులో అనేక తప్పులు దొర్లయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి .ఒకే కుటుంబ సభ్యులను వేర్వేరు వార్డుల్లో కేటాయించడంతో అనేకమంది ఆశావాహులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు . ఓటర్ల జాబితాలపై వచ్చే అభ్యంతరాలను జాబితాలపై

అభ్యంతర స్వీకరణ ఆదివారం సాయంత్రం తో ముగిసింది.

2లో..





## జాగృతి జనం బాట సమస్యల పరిష్కారంపై..
# పోరుబాట

- పేదలకు ఇండ్లు ఇచ్చేదెప్పుడు
- ఉమ్మడి రాష్ట్రంలో హుజూర్‌నగర్ నుంచే పోరాటం
- తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హుజూర్ నగర్‌టౌన్, జనవరి 4, ప్రభాతవార్త

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనం బాట కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార పోరుబాటని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో పాదయాత్ర నిర్వహించి

2లో..




2లో..

## కో ఆప్షన్ల నియామకానికి..
# కసరత్తు

- ఒక్కొక్క గ్రామపంచాయతీలో ముగ్గురిని నియమించవచ్చు
- వార్డు సభ్యులతో సమాన హోదా
- 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం నియామకం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు
- 5,346 కోఆప్షన్ల నియామకానికి చర్యలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

గ్రామపంచాయతీలలో డిసెంబర్ 22న కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. సర్పంచులు, వార్డు సభ్యులు సమస్యల పరిష్కారంపై గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించారు. పెండింగు పనులకు మోక్షం కలుగుతుంది. వార్డు సభ్యులు కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేర్చేందుకు అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక గ్రామపంచాయతీలకు కో ఆప్షన్ సభ్యుల నియామకానికై కసరత్తు

## గందరగోళంగా ఓటర్ల విభజన

**(మొదటి పేజీ తరువాయి..)**

యాదగిరిగుట్ట, ఆలేరు, పోచంపల్లి, చౌటుప్పల్, మోత్కూరు కోదాడ, మిర్యాలగూడ, నల్గొండ, సూర్యాపేట, తిరుమలగిరి మున్సిపాలిటీల పరిధిలో ఓటర్ల జాబితాలు తయారు చేయడంలో తప్పులు దొర్లయన్న ఆరోపణలు బలంగావినిపిస్తున్నాయి . ఒకే కుటుంబ సభ్యులను వేరు వేరు వార్డుల్లో నమోదు చేశారని ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు ఓటర్ల జాబితాలు తయారు చేయడంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

**వేర్వేరు వార్డుల్లో ఓట్లు...**

కొన్ని ప్రాంతాల్లో ఒకే ఇంట్లో నివసిస్తున్న తల్లిదండ్రులు ఒక వార్డులో ఉండగా, వారి పిల్లలు మరో వార్డులో నమోదు కావడం గమనార్హం. మరికొన్ని చోట్ల ఇటీవలే పునర్విభజనకు గురైన కాలనీల్లో ఓటర్లను సరైన ఆధారాలు లేకుండా వేరే వార్డులకు చేర్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఓటర్ల హక్కులను కాలరాస్తున్న చర్యగా పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ఆశావాహుల అసంతృప్తి...**

వార్డు ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు ఈ ఓటర్ల విభజన తమ రాజకీయ భవితవ్యంపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు అనుకూలంగా ఉన్న ఓటర్లను ఉద్దేశపూర్వకంగా ఇతర వార్డులకు తరలించారని, రాజకీయ ఒత్తిళ్లతోనే ఈ ప్రక్రియ సాగిందన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. భారీ స్థాయిలో ఫిర్యాదులుఓటర్ల జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసేలోపు వందల సంఖ్యలో ఫిర్యాదులు నమోదు కావడం ఈ సమస్య తీవ్రతను చాటుతోంది. డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు తొలగించకపోవడం, చిరునామా తప్పులు, ఇతర ప్రాంతాలకు చెందిన ఓటర్లు స్థానిక వార్డుల్లో నమోదు కావడం వంటి అంశాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఓటర్ల విభజనపై అనేక ఆరోపణలుకొన్ని వార్డుల్లో ఓటర్ల సంఖ్య అనూహ్యంగా పెరగడం, మరికొన్ని వార్డుల్లో గణనీయంగా తగ్గిపోవడం వెనుక స్పష్టత లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అధికారుల నిరక్ష ్యం లేదా క్షేత్రస్థాయి సిబ్బంది తప్పిదాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందా? లేక రాజకీయంగా లబ్ధి పొందాలన్న ఉద్దేశం ఉందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ముగిసిన అభ్యంతరాల స్వీకరణ...**

ఓటర్ల జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ ముగియడంతో ప్రస్తుతం వచ్చిన ఫిర్యాదులను ఎన్నికల అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రతి ఫిర్యాదును బూత్ లెవల్ అధికారులు ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు సమర్పించేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

**విచారణలో నిమగ్నమైన ఎన్నికల అధికారులు...**

క్షేత్రస్థాయి విచారణలో భాగంగా ఇంటింటి సర్వేలు, ఆధార్ వంటి గుర్తింపు పత్రాల పరిశీలన చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. తప్పిదాలు నిర్ధారణ అయిన చోట వెంటనే సవరణలు చేస్తామని, ఉద్దేశపూర్వక తప్పిదాలు తేలితే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

**ఈనెల 10న తుది జాబితాలు....**

అన్ని అభ్యంతరాలపై విచారణ పూర్తయ్యాక ఈనెల 10న తుది ఓటర్ల జాబితాలను విడుదల చేయనున్నట్లు ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. తుది జాబితాల వెలువడే వరకు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

## బియ్యం సేకరణలో అంతులేని జాప్యం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

రాష్ట్రంలో బియ్యం సేకరణ వ్యవహారం తీవ్ర గందరగోళానికి దారి తీస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా, అలాగే అధికారయంత్రాంగంతీసుకుంటున్న అనిశ్చిత నిర్ణయాల వల్ల రైస్ మిల్లుల్లో సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్)నిల్వలుకొండలాపేరుకుపోతున్నాయి. ముఖ్యంగా పార్‌బాయిల్డ్ బియ్యం సేకరణకు కేంద్రం స్పష్టంగా నిరాకరించడంతో మిల్లర్లు తీవ్ర ఆర్థికసంక్షోభాన్నిఎదుర్కొంటున్నారు. 2024-25 రబీ సీజన్‌కు సంబంధించిన బియ్యాన్ని ఫిబ్రవరి నెలాఖరు లోపు తప్పనిసరిగా ప్రభుత్వానికి అప్పగించాలనే నిబంధన ఉన్నప్పటికీ,ఇప్పటివరకు సరైన స్థాయిలో సేకరణ జరగకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మిల్లుల్లో స్థలం లేక బియ్యంనిల్వలుకుళ్లిపోతున్నాయని, నాణ్యత దెబ్బతింటోందని మిల్లర్లు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (పీడీఎస్) అవసరాల కోసం రా రైస్‌కే ప్రాధాన్యత ఇస్తుండగా, రాష్ట్ర అధికారులు కూడా అదే దిశగా మొగ్గు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నిర్ణయంతో పార్‌బాయిల్డ్ బియ్యం తయారీకి పెట్టుబడులు పెట్టిన మిల్లులు పూర్తిగా నష్టాల బాట పట్టాయి. యంత్రాలునిలిచిపోవడం, విద్యుత్ వినియోగ చార్జీలు పెరగడం, బ్యాంకు రుణాల వడ్డీలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ఇక మిల్లుల్లో పని లేకపోవడంతో వందలాది కార్మికులు ఉపాధి కోల్పోయి వలస బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని మిల్లుల్లో పూర్తిగా పనులు నిలిచిపోగా, మరికొన్ని మిల్లులు వారానికి రెండు మూడు రోజులు మాత్రమే నడుస్తున్నాయని సమాచారం. దీంతో కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయి. మిల్లర్లు పలువురు మాట్లాడుతూ, "పార్‌బాయిల్డ్ బియ్యం తీసుకోబోమని ముందే స్పష్టత ఇచ్చి ఉంటే ఈ నష్టాలు వచ్చేవి కావు. ఇప్పుడేమో బియ్యం అప్పగించాలి అంటారు, తీసుకునే ఏర్పాట్లు మాత్రం లేవు" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులపై ఆహార, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు స్పందించకపోవడం చోద్యంగా మారింది. సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని కేంద్రం, రాష్ట్రం మధ్య తక్షణమే చర్చలు జరిపి పార్‌బాయిల్డ్ బియ్యం సేకరణపై స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని మిల్లర్లు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేకపోతే రాబోయే రోజుల్లో రైస్ మిల్లుల మూతలు, కార్మిక ఆందోళనలు, ప్రభుత్వంపై నిరసనలు తప్పవని హెచ్చరిస్తున్నారు. నిల్వలు ఎంత స్థాయిలో?..ఒక్కో మిల్లులో సగటున వేల క్వింటాళ్ల సీఎంఆర్ నిల్వలు, కొన్ని మండలాల్లో మిల్లుల నిల్వ సామర్థ్యం ఇప్పటికే 100 శాతం మించిగోదాములకు తరలించేందుకు రవాణా కేటాయింపులు లేవుదీంతో బియ్యం నాణ్యత దెబ్బతిని తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉందని మిల్లర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఫిబ్రవరి డెడ్‌లైన్ ..**

నిబంధనల ప్రకారం ఫిబ్రవరి నెలాఖరు లోపు సీఎంఆర్ అప్పగించకపోతే జరిమానాలు, రికవరీలు విధించే అవకాశం ఉంది. అయితే తీసుకునే ఏర్పాట్లే లేకపోతే మిల్లర్లు ఎలా అప్పగించాలన్న ప్రశ్న తలెత్తుతోంది. ఈ నిబంధన "డెడ్‌లైన్ పేరుతో మిల్లర్లను శిక్షి ంచడమే" అన్న అభిప్రాయం వినిపిస్తోంది.

**రా రైస్‌కే మొగ్గు...**

రా రైస్ నిల్వ ఖర్చు తక్కుకేంద్ర గోదాముల్లో నిల్వ సామర్థ్యం పరిమితం, రవాణా సులభఈ కారణాలతో అధికారులు రా రైస్‌కే మొగ్గు చూపుతున్నారని తెలుస్తోంది. కానీ ఇది పార్‌బాయిల్డ్ మిల్లింగ్ వ్యవస్థను పూర్తిగా పక్కన పెట్టినట్టేనని మిల్లర్లు అంటున్నారు.

## జాగృతి జనం బాట సమస్యల పరిష్కారంపై పోరుబాట

**(మొదటి పేజీ తరువాయి..)**

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం తో పాటు, అమరుల స్థూపానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులను, బాలింతలను పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గొప్ప లు చెప్పుకునే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లా తో పాటు కోదాడ, హుజూర్నగర్ ప్రాంతాల అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నియోజ కవర్గంలో పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం వల్ల అనేక గ్రామాలు, భూములు సున్నపు రాయి నిల్వలు మునిగి పోయాయని నీళ్ల ఆంధ్ర ప్రాంతానికి తరలి వెళ్తే తెలంగాణ ప్రాంతం మొనక కు గురైందని విమర్శించారు. నాడు గృహ నిర్మాణ శాఖ మంత్రిగా, నేడు నీటిపారుదల పౌరసరఫరాల మంత్రిగా ఈ ప్రాంతంలో ఉత్తంకుమార్ రెడ్డి నిలువ నీడలేని పేదలకు పక్కా ఇండ్లు ఇవ్వలేక పోయారని విమర్శించారు. నియోజకవర్గ కేంద్రంలో ఏరియా ఆసుపత్రిలో సరైన డాక్టర్లు సిబ్బంది లేరని, ఇందులో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వండము లేదని అమె అన్నారు. జిల్లాలో 54 లిఫ్టులలో 24 పని చేయడం లేదని, పాత లిఫ్టులు మరమ్మతు చేయకుండా కొత్త లిఫ్టుల నిర్మాణం వెనుక కమిషన్ల కక్కుర్తి లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో నిరుద్యోగ భృతి, పింఛన్ల పెంపు, నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాల హామీ ఎటు పోయిందని అన్నారు. మట్టపల్లి వద్ద కృష్ణా నది జలాలు కాలుష్యం బారిన పడి పట్టణానికి మంచినీరు రాకుండా వున్నా మంత్రి ఉత్తమ్ ఎందుకు పట్టించు కోవడం లేద న్నారు. హుజూర్నగర్ ప్రాంతం తెలంగాణ సాయుధ పోరాటా నికి కేంద్రమని ఈ ప్రాంతం నుంచే తెలంగాణ జాగృతి పోరాటం ప్రారంభించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు సాధించేలా అన్ని ప్రాంతాల్లో కొత్త కమిటీలను వేసి ఉద్యమిస్తామన్నారు. ఈ సమా వేశంలో జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, కే ఎల్ ఎన్ రావు, ఎస్కే మస్తాన్, గోవర్ధన్, దుండి గల నారాయణ, సత్యనారాయ ణ రెడ్డి, రహిమ కిషోర్, నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ల నియామకానికై కసరత్తు

**(మొదటి పేజీ తరువాయి..)**

జరుగుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కోఆప్షన్ల నియామకం విషయంలో చర్చలు జరుగుతున్నాయి. 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారము ఒక్కొక్క గ్రామంలో ముగ్గురు కో ఆప్షన్లను నియమించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. వార్డు సభ్యులతో సమాన హోదా కో ఆప్షన్లకు ఉంది. ఈ నేపథ్యంలోనే కో ఆప్షన్ల నియామకం పై దృష్టి సారించారు. వీరి ఎంపికలో సర్పంచులు, శాసనసభ్యులు కీలకం కానున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఓడిపోయిన వారు కోఆప్షన్లు గా నియామకం అయ్యేందుకు పైరవీలు ప్రారంభించారు. సర్పంచులు, శాసనసభ్యుల మద్దతు కోరుతున్నారు. తమకు అవకాశం ఇవ్వాలని అంటున్నారు. అంతేకాకుండా రిటైర్డ్ ఉద్యోగులు కూడా కో ఆప్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కొంతకాలంగా రాజకీయ పదవుల కోసం ఎదురుచూస్తున్న రిటైర్డ్ ఉద్యోగులకు ఇదొక అవకాశం గా భావించి తమను కోఆప్షన్లుగా నియమించాలని కోరుతున్నారు. దీంతో గ్రామాల్లో చర్చలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి




నల్గొండ జిల్లాలో 1782 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486, నల్లగొండ జిల్లాలో 869, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 5,346 మందిని కోఆప్షన్లుగా నియమించాల్సి ఉంది. సూర్యాపేట జిల్లాలో 1,458 మంది కోఆప్షన్లు, నల్లగొండ జిల్లాలో 2,607 మంది కోప్షన్ల, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1281 కోఆప్షన్లను నిర్మించాల్సి ఉంది. 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారము కోఆప్షన్ సభ్యులుగా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలని తప్పనిసరిగా నియమించాల్సి ఉంటుంది. మరో కో ఆప్షన్ కోసం పంచాయతీ భవన నిర్మాణానికి భూమి దానం చేసిన వ్యక్తిని కూడా నియమించవచ్చు. గ్రామ సంక్షేమానికి కృషి చేసే వారిని నియమించుకోవచ్చు. ఓటు హక్కు లేకపోయినప్పటికీ వార్డు సభ్యులకు ఉన్న హోదా కో ఆప్షన్లకు చట్టం కల్పించింది. వార్డు సభ్యులకు ఉన్న అధికారాలు కో ఆప్షన్లకు వర్తిస్తాయి. ఎక్కువ శాతం గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థులు గెలుచుకున్నారు. సర్పంచులు, వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలో అధికార పార్టీకి చెందిన వారికే ఎక్కువ శాతం కోఆప్షన్ లో దక్కనున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక సూర్యాపేట నియోజకవర్గంలోనే భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే ఉన్నారు. కో ఆప్షన్ ల నియామకం సర్పంచులు, శాసనసభ్యుల కనుసన్నల్లో జరుగుతున్న నేపథ్యంలో అధికార పార్టీ వారికి ఈ పదవులు ఎక్కువగా దక్కే అవకాశం ఉంది. ఆశావాహులు సర్పంచుల, శాసన సభ్యుల చుట్టూ తిరుగుతున్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు జనవరి మాసంలో జరగవచ్చని భావిస్తున్న నేపద్యంలో ఈ లోపే కోఆప్షన్ల నియామకాన్ని పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రామాల అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి సారించింది. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను రప్పించి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే కో ఆప్షన్ల నియామక ప్రక్రియను కూడా సాధ్యమైనంత తొందరలో పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈనెల 10న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 18 మున్సిపాలిటీల పరిధిలో ఓటర్ల తుది జాబితాలను ప్రకటించనున్నారు. ఆ తర్వాత రిజర్వేషన్లు ఖరారు చేసి నోటిఫికేషన్ జారీచేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రభుత్వం కూడా మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలని ఆలోచనలో ఉంది. ఈ క్రమంలో ఈలోపే గ్రామపంచాయతీలలో కో ఆప్షన్ల నియామకాన్ని పూర్తి చేయాలని చర్యలు చేపట్టారు. వీటి నియామకాన్ని పూర్తిచేసి మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించినందుకు ఆయా నియోజకవర్గాలలో శాసనసభ్యులు భావిస్తున్నారు. కౌన్సిలర్ల ఎంపిక చేయాల్సి ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 18 మున్సిపాలిటీల పరిధిలో 407 మంది కౌన్సిలర్ స్థానాలు ఉన్నాయి. వీరందరినీ ఏకాభిప్రాయంతో పోటీ చేసేందుకు ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే మున్సిపాలిటీల పరిధిలో పొలిటికల్ హీట్ పెరిగింది. వార్డుల కూర్పు జరుగుతుంది. ఓటర్లను కూడా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు ఓటర్ల జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా ఓటర్ల జాబితాలను రూపొందించి ఈనెల 10న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు. ఒక వార్డులో ఉన్న ఓటర్లు మరొక వార్డులో ఓటర్ల జాబితాలో నమోదు కాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలను పారదర్శకంగా తయారుచేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అభ్యంతరాలను స్వీకరించి నియోజకవర్గం, జిల్లాస్థాయిలో రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలను కూడా నిర్వహిస్తున్నారు.

# గుండ్రాంపల్లి గ్రంథాలయానికి హైదరాబాద్ బుక్ ఫెయిర్ ద్వారా పుస్తకాల వితరణ

**చిట్యాల రూరల్, జనవరి 4, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని గుండ్రాంపల్లి గ్రంథాలయం మరియు సమాచార కేంద్రం (గ్లిక్) కు హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ చేశారు. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన 38వ జాతీయ పుస్తక ప్రదర్శనలో భాగంగా పల్లె గ్రంథాలయాలకు పుస్తకాలు అనే కార్యక్రమం ద్వారా సేకరించిన సుమారు 200 పుస్తకాలను హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు, కవి యాకూబ్, ప్రధానకార్యదర్శి ఆర్. వాసు, కోశాధికారి పి. నారాయణ రెడ్డిల చేతుల మీదుగా గుండ్రాంపల్లి గ్రంథాలయ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌కు పుస్తకాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి యాకూబ్ మాట్లాడుతూ పల్లె గ్రంథా లయాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వివిధ గ్రామ గ్రంథాలయాలకు పుస్తకాలను రెండు దశాబ్దాలుగా నిరంత ాయంగా అందజేస్తున్నామని తెలిపారు. గ్రంథాలయ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ గ్రంథాలయాలకు ఈ విధంగా పుస్తకాల వితరణ



జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పుస్తకాల కొనుగోలుకు భారం తగ్గడంతో పాటు గ్రామ యువత, విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొంటూ హైదరాబాద్ బుక్ ఫెయిర్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళోజీ గ్రంథాలయ అధ్యక్షులు అందోజు నాగభూషణం, యువ రచయిత బి. గోపికృష్ణ, పెద్దపల్లికి చెందిన వెంకట్రావు, పల్లె గ్రంథాలయ ప్రతినిధి సంజీవ్, పరుషరామ్ పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శం

### పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం



**చిట్యాల రూరల్, జనవరి 04, ప్రభాతవార్త:** తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శమని సర్పంచ్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని గ్రంథాలయం వద్ద ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి ఫూలే జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. మహిళా విద్యకు పునాది వేసిన తొలి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలను వంటింటికే పరిమితం చేసిన సమాజంలో అక్షరాన్ని ఆయుధంగా మార్చి, మహిళలను స్వతంత్రంగా, స్వాభిమానంతో జీవించే శక్తివంతులుగా తీర్చిదిద్దిన మహనీయులు పూలే దంపతులని కొనియాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల విద్యా, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి వారు చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. సావిత్రిబాయి పూలే ఆశయాలు సాధించడం కోసం ప్రతీ ఒక్కరు పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల జానయ్య యాదవ్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గుండెబోయిన నరసింహ, గ్రామ ఉపసర్పంచ్ సైదులు, మాజీ సర్పంచ్ కందిమల్ల రేణుక శిశుపాల్ రెడ్డి, ఫ్రెండ్స్ యూత్ మాజీ అధ్యక్షులు నీలకంఠం నరేష్, గ్రంథాలయ నిర్వాహకులు నందిపాటి కృష్ణ, గ్రామ యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్పు చూపిస్తా అన్నాడు... చేసి చూపిస్తున్నాడు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త జనవరి 04**

స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మార్పు కొరకు నాకు ఓటేయండి నేను మార్పు చూపిస్తానని చెప్పిన భరత్ అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రమాణస్వీకారం చేసినప్పటినుండి నుండి గ్రామంలో విరివిగా తిరుగుతూ గ్రామ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు చూపడానికి ప్రయత్నిస్తూ ఉన్నారు. గ్రామంలో నిరంతరం త్రాగునీటి సరఫరా ఉండే విధంగా చూస్తూ అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా కూడా నీటిని సరఫరా చేయిస్తున్నారు. పారిశుద్ధంతోనే ప్రతి గ్రామం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందని పారిశుద్ధ్య పనులపై



ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకే విపరీతమైన చలిని కూడా లెక్కచేయకుండా పొగ మంచుతో నిండిన రోడ్లపై తాను స్వయంగా పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రోడ్లపై నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ప్రతి వీధి శుభ్రం చేయిస్తూ తాను గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ రోడ్ల పైన నిత్య రహదారుల పైన ఎన్నో వాహనాలు వెళ్తూ, చెత్తాచెదారాలు ఉంటాయి, తెల్లవారుజామున పారిశుద్ధ్య కార్మికుల తో కలిసి ప్రతి విధి దగ్గరుండి పరిశుభ్రం చేపిస్తూ ప్రజలను పట్టించుకుంటున్నాడని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# హామీ ఇచ్చారు... దప్పిక తీర్చారు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 04**

వేసవికాలం రాకముందే మంచినీటి సమస్య ఎదురవుతుందని భావించిన పాలకవర్గం సభ్యులు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం మంచినీటి సమస్య తీర్చేందుకు ముందుకు వచ్చారు. నార్కెట్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఐదవ వార్డు సభ్యులు మంద ఉమా గిరి మంచినీటి సమస్య ఉన్నదని వార్డు సభ్యుల దృష్టికి తీసుకురాగానే ఆమె వెంటనే స్పందించి సర్పంచ్ జేరిపోతుల భరత్ ఆదేశాల మేరకు వార్డులో ఆదివారం తెల్లవారు జామునుండే విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వార్డులో ఎండి యాసిన్ ఖాన్ తమ ఇంటిలో మంచినీటి సమస్య ఉందని చెప్పడంతో తన సొంత డబ్బులతో మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయించారు. దీంతోపాటు రాశి ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సామకొండల్ రెడ్డి ఇంటి సమీపంలో కూడా ఇదే సమస్య నెలకొనడంతో ఈ సమస్యను కూడా దగ్గరుండి పర్యవేక్షించి నీటి సమస్యను తీర్చారు. ఐదవ వార్డులో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల సదుపాయం కల్పించేందుకు తమ వంతు సహకారంగా కృషి చేస్తామని వార్డు సభ్యురాలు హామీ ఇచ్చారు. గత రెండు వారాల క్రితం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వార్డు సభ్యురాలు ముందుకు వచ్చి తమ దప్పికను తీర్చారని ప్రజలు హర్షం వ్యక్తం చేయడంతో పాటు సర్పంచ్ జేరిపోతుల భరత్, వార్డు సభ్యురాలు మంద ఉమా గిరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఏ వార్డులో సమస్యలు ఉన్న గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తామని సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ప్రజలకు తెలిపారు.

# హనుమంతుకు పలువురి నివాళులు

**చిట్యాల, జనవరి 4, ప్రభాతవార్త**

మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డుకు చెందిన మెండే హనుమంతు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆదివారం దశదినకర్మ సందర్భంగా పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ కౌన్సిలర్ జిట్టా బంద్ అయ్యా మాజీ సింగిల్ విండో డైరెక్టర్ జెగిని బిక్షం రెడ్డి, ఆగు అశోక్ యాదవ్, నల్ల మల్లారెడ్డి, ఏళ్ల రాములు, శంకర్, రవి తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

**మఠంపల్లి జనవరి 04 ప్రభాతవార్త.**

మండలంలోని బాడవ తండాలో శనివారం రాత్రి పేకాట స్థావరాలపై మఠంపల్లి పోలీసులు స్పెషల్ బ్రాంచ్ పోలీసులు దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో బిలియా నాయక్ తండ బాడవ తండాలకు చెందిన ఏడుగురు వ్యక్తులు మాజీ జెడ్పిటిసి బానోతు జగన్ నాయక్ ఇంట్లో పేకాట ఆడుతున్నారని సమాచారంతో దాడులు నిర్వహించగా మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్ తో పాటు ఇరుతండాలకు చెందిన ఆరుగురిని పట్టుకుని వారి వద్ద నుండి 24600 నగదు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి బాబు తెలిపారు అక్రమసార గుట్కా గంజాయి పట్టిక బెల్లం వంటి అక్రమ వ్యాపారాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# ఘనంగా హనుమద్ గాయత్రీ యజ్ఞం





**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 04** మండలంలోని చిప్పలపల్లి మరియు తుమ్మలగూడెం గ్రామాలలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ హనుమత్ గాయత్రి 28వ యజ్ఞ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, నార్కెట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య,బండ సాగర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఉంగ్ర భాగ్యమ్మ లింగారెడ్డి, చిప్పలపల్లి సర్పంచ్ బండ అంజిరెడ్డి, చిన్న తుమ్మలగూడెం సర్పంచ్ బాత్క మణెమ్మ మహేష్ యాదవ్, మాజీ సర్పంచ్ రాజు,ఉపసర్పంచ్లు పనస ధనుంజయ, శ్వేత సురేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ దాసరి రాజు, బాత్క నరసింహ,వంగాల వెంకన్న, పడమటి శ్రీనివాస్ రెడ్డి వార్డు మెంబర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, AT: CITY CIVIL COURT, HYDERABAD**
**O.S. No. 944 of 2019**

BETWEEN:
**M/s. NABSAMRUDDHI FINANCE LIMITED**
**...Plaintiff**
AND
**M/s. Kambalapally Jagadishwar Reddy Dairy Farm & Others**
**...Respondent/D1 & D2**

To,
**D1) M/s. Kambalapally Jagadishwar Reddy Dairy Farm,** Rep. by Kambalapally Jagadishwar Reddy, Sivannagudem (V) Marriguda (M) Nalgonda (D) - 508245
**D2) Mr. Kambalapally Jagadishwar Reddy,** Prop. of M/s. Kambalapally Jagadishwar Reddy Dairy Farm, Sivannagudem (V) Marriguda (M) Nalgonda (D) - 508245.

PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR recovery, You are avoiding to receive suit summons. Inspite of summons sent to you through Court and Post, the same were returned un served. Hence you are hereby informed that the above suit stands posted on **29-01-2026.** You are hereby summoned to appear in the above Hon'ble Court on **29-01-2026, at 10.30 a.m.** either in person or through an Advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.

//By order of the Court//
**SYED YAKOB** BA.,LLB.
**Advocate**
Off: 8-3-228/671/A, Beside Madhura nagar Police Station, Rahmathnagar, Yousufguda, Hyderabad-45
**@ 9849320293, 8886440033.**

# లక్ష రూపాయల కోసం నిండు ప్రాణాన్ని పొట్టన పెట్టుకుంటారా..

**మంత్రి ఉత్తం. ఎమ్మెల్యే పద్మావతి రాజేష్ మృతి పట్ల స్పందించాలి. రాజేష్ మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి. జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత....**



**కోదాడ, జనవరి 4, ప్రభాతవార్త :**

లక్ష రూపాయల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దయ లేకుండా వ్యవహరించి దళిత కుటుంబానికి చెందిన కర్ల రాజేశ్ ను పొట్టన పెట్టుకుందని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం పట్టణంలోని గాంధీ నగర్ లో ఇటీవల లాకప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. రాజేష్ ను రిమాండ్ చేసి నాలుగు రోజులపాటు హింసించడం దారుణం అన్నారు. దేశంలో మానవ హక్కులు లేనట్లుగా పోలీసులు అధికారులు వ్యవహరించారని విమర్శించారు. కేసు విషయంలో బీసీ వర్గానికి చెందిన సిఐని మాత్రమే సస్పెండ్ చేసి అగ్రవర్ణానికి చెందిన ఎస్సైని కాపాడటంలో ఆంతర్యం ఏమిటోనని ప్రశ్నించారు. రాజేశ్ కేసు విషయంలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతిలు స్పందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పద్మావతి ఎక్కడికి వెళ్లినా నాకు పిల్లలు లేరు, నియోజకవర్గ ప్రజలే మా పిల్లలు అని చెప్పడం తమకు ఎంతో నచ్చిందని కానీ కర్ల రాజేష్ లాక్ అప్ డేత్ విషయంలో ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రాజేషు దళితుడు కాబట్టి మాట్లాడడం లేదా, వెంటనే రాజేష్ బాధ్యులైన వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్న, దళితుల పక్షాన డిజిపితో మాట్లాడేందుకు అపాయింట్మెంట్ కోరిన ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులు, బీసీలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి కందుల మధు, రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్, జితేందర్, హరి ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వడ్డేపల్లి కోటేష్ మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, కార్ల శివ, కర్ల కమల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం..



**కోదాడ, జనవరి 4, ప్రభాతవార్త:**

స్వర్ణ భారతి ట్రస్ట్ పేదలకు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం స్థానిక వాసవిభవన్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి చూపు సరిగా లేక బాధపడే వారికి ఈ వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పేదలకు ఉపయోగపడే విధంగా మరెన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ శిబిరంలో 285 మంది కంటి పరీక్షలు చేసుకోగా ఆపరేషన్లు అవసరమైన 75 మందికి లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి ప్రభాకర్, చారు గుండ్ల ప్రవీణ, రాజశేఖర్, చెన్నకేశవరావు, యాదా శ్రీనివాసరావు, సుధాకర్, శ్రీనివాసరావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**అనంతగిరి జనవరి 04 ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ నకిరికంటి వీరబ్రమ్మ,పాలక వర్గం శ్రీకర హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దేగ కొండయ్య,కొండపల్లి వాసు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోనీ ప్రజలు మెరుగైన వైద్య సేవలు కోసం ప్రైవేట్ హాస్పటల్ కు



వెళ్లకుండా గ్రామంలోనే రక్త పరీక్షలు ఈసీజీ మందులు అందజేస్తున్నారని తెలిపారు.ఈ మెగా వైద్య శిబిరంలో 200 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.అడగగానే వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శ్రీకర హాస్పటల్ యాజమాన్యానికి డాక్టర్ రాజేందర్ కు సర్పంచ్ నకిరికంటి వీరబ్రమ్మ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గవిని రామకృష్ణ,వార్డు మెంబర్లు రవి,వెంకటయ్య, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సూర్యం,హాస్పిటల్ యాజమాన్యం లచ్చిరెడ్డి,గ్రామ పెద్దలు సంగబోయిన అంతయ్య,నకిరికంటి యల్లయ్య, గాదం వెంకన్న,మార్తి వేణు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు బిఆర్ఎస్ భరోసా.

**నోటీసులతో కంటికి కునుకు లేదంటున్న బాధితులు.**

**కోదాడ, జనవరి4,ప్రభాతవార్త**

కోదాడ పెద్ద చెరువు ను ఆక్రమించుకున్నారని, వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు 372 మందికి నోటీసులు జారీ చేసిన విషయం విధితమే. నోటీసుల జారీ తో కంటిమీద కునుకు లేకుండా భయభ్రాంతులకు గురవుతున్న పట్టణ పరిధిలోని సాయిబాబా థియేటర్ సమీపంలోని వీధులలో రేకుల ఇళ్లు ,గుడిసెలు తిరిగి బాధితులను సోమవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గుండె ధైర్యం చెప్పి ఓదార్చారు. నోటీసులు జారీ అయిన 372 మందిలో 200 మంది దారిద్ర రేఖ దిగువ బాగానఉండి, కూలీ నాలి చేసుకొనే నిరుపేదలు ఉండటం గమనార్హం. 50 సంవత్సరాల నుండి ఇక్కడే జీవిస్తున్నామని, 40 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొని పొట్ట కూటి కోసం కూలికెళ్తూ బతుకుతుంటే ఈ మాయదారి నోటీసులతో కంటిమీద కునుకు లేదని తమ గోడును వెళ్లబోసుకున్నారు. వేల గజాల ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, మా మీద ఈ జులుం ఏమిటని కన్నీటి పర్యంతమయ్యారు. మమ్మల్ని చంపిన తర్వాతే మా ఇల్లు కూలగొట్టాలని మాజీ ఎమ్మెల్యే ఎదుట స్పష్టం చేశారు. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీ పక్షాన న్యాయ, ప్రత్యక్షపోరాటం చేస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు. బాధితులు ఆక్రమణదారులైతే ఇళ్ల నిర్మాణానికిఅనుమతులు ఎలా ఇచ్చారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ఇంటి పన్ను, నీటి పన్ను, కరెంటుబిల్లులు చెల్లిస్తున్నప్పుడు ఈ విషయం ఎందుకు గుర్తుకు రాలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు నోటీసుల పేరుతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు బాధితులను భయభ్రాంతులను చేయటం సమంజసం కాదన్నారు. అనుమతులు ఇచ్చిన అధికారులే బాధితుల పక్షాన నోటీసులకు సమాధానం చెప్పాలన్నారు. ఓ పక్క కోదాడ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు లంచాలకు అలవాటు పడి ప్రభుత్వ స్థలాలను ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని అపార్ట్మెంట్లు కట్టుకున్న దురాక్రమణదారులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని, పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా నిరుపేదలను ఆక్రమణదారులు అనటం శోచనీయమన్నారు. మరొక్కసారి బాధితులను ఇబ్బంది పెడితే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. బాధితులకు అండగా ఉంటామని, మీ ఇళ్లకు నేనే భరోసా అని మాజీ ఎమ్మెల్యే బొల్లం బాధితులకు గుండె ధైర్యం కల్పించారు. ఆయన వెంట టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, మాజిక కౌన్సిలర్ చింతల నాగేశ్వరరావు, ముఖ్య నాయకులు ఉన్నారు.




# ప్రకృతి వ్యవసాయం ఆవశ్యం



**నడిగూడెం, జనవరి 4, ప్రభాతవార్త:**

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని సిరిపురం కు చెందిన ఆదర్శ రైతు వాసికర్ల శేషు కుమార్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని వల్లాపురంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత 60 ఏళ్లుగా మనం చేస్తున్న రసాయనిక సాగుతో నేల పూర్తిగా దెబ్బతిన్నదని, దీంతో భూసారం తగ్గిందన్నారు. భూసారం పెరగాలంటే తొలకరిలో పచ్చి రొట్ట పంటలు సాగు చేయాలని, పంట సమయంలో జీవామృతం, ఘన జీవామృతం నేలకి వాడాలన్నారు. అలాగే పంటల్లో ఆశించే చీడ, పీడల నివారణకు వేప గింజల కాషాయం, నీమాస్త్రం, తూటికాడ, వాయిలాకు, దశపత్రి, ఆవు మూత్రం ఆవు పేడ ద్రావణం, పుల్లటి మజ్జిగ ద్రావణాలు పిచికారీ చేసి నివారంచవచ్చన్నారు. అనంతరం ఆ గ్రామ సర్పంచ్ కేశగాని సరిత మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయం చేయాలన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు కుడా తమ కుటుంబ అవసరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేయాల్సిందేనన్నారు. మన ఊరు రైతులందరు ప్రకృతి వ్యవసాయం చేపట్టి అందరికి ఆదర్శంగా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఉపసర్పంచ్ కోట శేఖర్రెడ్డి, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ), రైతులు పల్లా యుగేందర్ రెడ్డి, బజ్జూరీ అచ్చిరెడ్డి, బజ్జూరి వీరారెడ్డి, కేశగాని లక్ష్మణ్, వట్టికూటి శ్రీను, నిందుచర్ల వెంకటేశ్వర్లు, బజ్జూరి వెంకటరెడ్డి, కాకి రాజు, లింగారెడ్డి, గురుస్వామి పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి




**నడిగూడెం, జనవరి 4, ప్రభాతవార్త**

:పారిశుద్ధం, వీధి దీపాలు, త్రాగునీరు, కోతులు కుక్కల బెడద తదితర సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. రత్నవరం గ్రా మసర్పంచ్ దాట్ల నాగేశ్వరావుని ఆదివారం ఘనంగా సన్మానించిన అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలబడి వైద్య సేవలు, విద్యారంగం అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నిక కావాలని అన్నారు. నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎలక వెంకట్ రెడ్డి, మండవ వెంకట్ రాములు, పందిరి శ్రీనివాసరెడ్డి, కొల్లు నరసింహ రావు, టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, కె.వి.ఆర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బుసిరెడ్డి



పెద్దవూర జనవరి 4 ప్రభాతవార్త

మండల కేంద్రము పరిధిలోని ఈదులగూడెం గ్రామాన్ని ఆదివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సందర్శించి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల మరణించిన లింగమ్మ కుటుంబాన్ని(సైదులు)పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో కర్నాటి వినోద్ రెడ్డి, వార్డు మెంబర్ పూర నాగయ్య,, వార్డు మెంబర్ పున్ రెడ్డి రవీందర్ రెడ్డి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,కర్నాటి వినోద్ రెడ్డి, కర్నాటి అంజిరెడ్డి,పున్ రెడ్డి వెంకటరెడ్డి, కర్నాటి మధుసూదన్ రెడ్డి, కర్నాటి జాన్ రెడ్డి, బద్రి మొగలయ్య, సతీష్,అమురోజు రామలింగయ్య, పబ్బు కోటేష్, రామలింగయ్య, పబ్బు పెద్ద లింగయ్య, పబ్బు వెంకటయ్య, పబ్బు సాలయ్య,బొడ్డుపల్లి ఆంజనేయులు,లింగాల భిక్షమయ్య, చింతకాయల అంజయ్య,పూర కోటేష్, లింగాల సైదయ్య, లింగాల రాములు, చింతకాయల మల్లయ్య,లింగాల పవన్,జోగు ఆంజనేయులు,అమరోజు కోటేష్,కోమళ్ళ రాంబాబు,బద్రి ఆంజనేయులు, రావర్తి అనిల్, జోగు సత్యనారాయణ,బద్రి యల్లయ్య,రాషిపాక లక్ష్మయ్య,బద్రి శంకర్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజిక్ ఛానల్ వారి సంధ్య జానపద గేయం చిత్రీకరణ



గుర్రంపోడు, జనవరి 04 ప్రభాతవార్త

:గుర్రంపోడు మండలం లోని ఊట్లపల్లి పోచంపల్లి శివారులో ఆదివారం పదం మ్యూజిక్ ఛానల్ వారి షూటింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సంధ్య జానపద గేయాన్ని అనేక సన్నివేశాలతో చిత్రీకరించారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ విజయ్ మాట్లాడుతూ.. రానున్న సంక్రాంతి పండుగ కోసం గుర్రంపోడు మండలంలో ఈ ప్రాంతంలో పొలాలు కొండల మధ్య పాటను చిత్రీకరిస్తున్నామని ఈ ప్రాంతంలో సంధ్య జానపద పాట చిత్రీకరణ చేయడం చాలా సంతోషంగా ఉందని మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన కోఆర్డినేటర్ ఎమ్మాని సతీష్ వర్మ సహకారం తమకు బాగా లభించిందని, గతంలో రెండు పాటలు చిత్రీకరించామని సంక్రాంతి సందర్భంగా ఈ పాట ప్రజల ముందుకు వస్తుందని అందరూ పదం మ్యూజిక్ ఛానల్ ను సబ్స్క్రైబ్ చేసుకొని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బాలు ఎస్.ఎం,ఆర్టిస్టులు హీరో బన్నీ యాదవ్,హీరోయిన్ ప్రేమలత చిన్ను,షూటింగ్ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు నిశితంగా పరిశీలించాలి



హాలియా, ప్రభాతవార్త, జనవరి 4:

ఓటరు జాబితాలో మార్పు, చేర్పులకు సంబంధించి దరఖాస్తులను నిశితంగా పరిశీలించాలని ఏసిఎల్బి నల్లగొండ అధికారి వై.అశోక్ రెడ్డి అన్నారు. ఆదివారం హాలియా మున్సిపాలిటీలో ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ నిర్వహిస్తున్న ఓటర్ల నుంచి వచ్చిన సవరణలు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి నంబర్ల వారీగా ఒక వార్డులో ఉన్న ఓటర్లు, ఆ వార్డు పరిధిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు అందరూ ఒకే వార్డులో ఉండే విధంగా సవరణలు చేయాలన్నారు. ఒక పోలింగ్ స్టేషన్లో గరిష్ఠంగా 800 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా పునర్విభజన చేయాలని, హాలియా పురపాలక సంఘం పరిధికి చెందని ఓటర్ల పేర్లను డిలీషన్ లిస్టులో చేర్చాలని సూచించారు. వచ్చిన మార్పులు, చేర్పుల దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి 10వ తేదీ నాడు ఫైనల్ ఓటర్ జాబితా పబ్లికేషన్ చేయాలని తెలిపారు. వారి వెంట మున్సిపాలిటీ కమిషనర్ రామదుర్గారెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పడమటి సోమారం రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

బీబీనగర్ జనవరి 4 ప్రభాతవార్త:

మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షులు ఆల్వ మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లోఅధ్యక్షులుగా ఆల్వ బాలకృష్ణారెడ్డి,ఉపాధ్యక్షులుగా కందాడి రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా జిట్టా బాపురెడ్డి,సంయుక్త కార్యదర్శిగా గుర్రం శివశంకర్ రెడ్డి,కోశాధికారిగా ఆల్వ బుచ్చిరెడ్డి,యూత్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎలిమినేటి శ్రావణ్ రెడ్డి, కొలను కృష్ణారెడ్డి,కార్యవర్గ సభ్యులుగా వాకిటి బాల్ రెడ్డి, మండీల మహేందర్ రెడ్డి, ఆల్వ అనంతరెడ్డి, ఆల్వ మోహన్ రెడ్డి, వాకిటి యాదిరెడ్డిఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం పెద్దలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# ఓటర్ జాబితాలను పారదర్శకంగా తయారు చేయాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ భాస్కర్ రావు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

ఓటరు జాబితాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్ల వివరాలు ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.ఆదివారం ఆయన భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలను సందర్శించి, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సంబంధిత మున్సిపల్ కార్యాలయాలకు విచ్చేసి డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలను పరిశీలించారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితాల్లో ఏవైనా మార్పులు, చేర్పుల కోసం ఫిర్యాదులు అందితే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముసాయిదా ఓటర్ల జాబితాపై ప్రజలకు ఎలాంటి అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు ఉన్నా వాటిని స్వీకరించేందుకు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈ విధంగా అందిన అభ్యంతరాలను రోజువారీగా విచారణ జరిపి సత్వరమే పరిష్కరించాలన్నారు. అలాగే రాబోయే ఎన్నికలకు ముందుగానే యాక్షన్ ప్లాన్ రూపొందించి అవసరమైన ఏర్పాట్లను సమయానికి పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, మేనేజర్లు, ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.



# నాగార్జున సాగర్ వార్త

# మంచినీటి సమస్యను తీర్చిన బుసిరెడ్డి

పెద్దవూర జనవరి 4 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కీ.శే ఈదా వెంకటేష్ జ్ఞాపకార్థం మంచినీటి వంపును సర్పంచ్ ఐతగోని వెంకటయ్య గౌడ్ సమక్షంలో ముఖ్య అతిథిగా పాల్గొని మంచినీటి బోర్, చేతి పంపు దాత బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ప్రారంభించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పున్ రెడ్డి రవీందర్ రెడ్డి, శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి, వార్డు మెంబర్ పోలోజు రమేష్ చారి,తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, కర్నాటి వినోద్ రెడ్డి, కర్నాటి జాన్ రెడ్డి, కర్నాటి అంజిరెడ్డి,కర్నాటి మధుసూదన్ రెడ్డి,పున్ రెడ్డి వెంకటరెడ్డి,ఈదా నాగయ్య,నడ్డి శంకర్,బొడ్డు సతీష్,కప్పల కోటేష్,బిఆర్ఎస్ వైడిఆర్ అధ్యక్షుడు గడ్డం సజ్జన్, షేక్ ముస్తాఫ,ఆదిరెడ్డి,బుసిరెడ్డి మట్టారెడ్డి,నితిన్, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి సేవలు చిరస్మరణీయం

చౌటుప్పల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త



అనాథలకు సేవ చేయాలన్న లక్ష్యంతో తన స్వంత వ్యవసాయ భూమిలోని ఒక ఎకరం స్థలంలో సుమారు కోటి రూపాయల ఖర్చుతో భవనం నిర్మాణం చేసి, ప్రభుత్వం తరఫున నడిపించే వృద్ధాశ్రమానికి దానం చేసిన మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి సేవలు ఎల్లకాలం నిలిచిపోతాయని శ్రీ సాయి యాదాద్రి సేవాశ్రమం అధ్యక్షులు దెబ్బడి అశోక్, ప్రధాన కార్యదర్శి జే. వై శెట్టి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో నిర్వహించిన మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి సంస్మరణ సభలో వారు పాల్గొని మాట్లాడారు. మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి పెద్ద కొండూరు గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి పెరిగి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా సేవలందించి, ఉద్యోగ విరమణ తర్వాత గ్రామంలో ఒక వృద్ధాశ్రమంను నిర్మించి సీనియర్ సిటిజన్ లకు సేవాకార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకోవడం హర్షణీయమన్నారు. సత్యనారాయణ రెడ్డి పెద్ద కుమార్తె కల్పన మాట్లాడుతూ మా తండ్రిగారైన సత్యనారాయణ రెడ్డి సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలని కోరారు. తన తండ్రి నెలకొల్పిన వృద్ధాశ్రమం పలువురు కి సేవలందించే విధంగా సహకారం అందించాలని ఆమె కోరారు. ఈ సంస్మరణ సభలో ఆశ్రమ వ్యవస్థాపకులు మేరెడ్డి జానకమ్మ, శ్రీ సాయి యాదాద్రి సేవాశ్రమం గౌరవ సలహాదారులు నేరెళ్ళ కోటేశ్వరరావు, ఆర్గనైజర్ మహేష్, యాదాద్రి భువనగిరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, జిల్లా డైరెక్టర్స్ కొడారి వెంకటేష్, జంపాల అంజయ్య, మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి చిన్న కూతురు వినీత, పెద్దలు పాటి యాదిరెడ్డి, కళ్ళెం బాల్ రెడ్డి, డాక్టర్ రాజా సుధాకర్, మాదగోని బిక్షపతి గౌడ్, ఆశ్రమ దాతలు, రిటైర్డ్ ఉద్యోగులు, ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలలో అక్రమాలు జరిగితే ఉపేక్షించేది లేదు...

చండూరు,జనవరి4,ప్రభాతవార్త:



రేషన్ దుకాణాలలో అక్రమాలు జరిగితే ఉపేక్షి ంచేది లేదని పౌర సరఫరాలశాఖ డిటి. మాచన రఘునందన్ హెచ్చరించారు.మాకు గోదాం నుండి బియ్యం తక్కువగా వచ్చాయి, చెత్త చెదారం ఉన్నాయి అంటూ వచ్చే ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా రేషన్ స్టాక్ రవాణా చేయాలని రఘునందన్ తెలిపారు. ఆదివారంచండూరులో మాట్లాడుతూ స్టాక్‌ను దిగుమతి చేసుకునే సమయంలో డీలర్‌లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అదేవిధంగా రేషన్ షాపులలో అక్రమాలు జరిగితే ఉపేక్షి ంచేది లేదని,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చౌక దుకాణాలలో స్టాక్ ఉండాల్సిన దానికన్నా తక్కువ,ఎక్కువ ఉంటే నిర్దాక్షి ణ్యంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రేషన్ షాప్ యజమానులు సమయపాలన పాటించాలని తెలిపారు.



## హనుమంతు స్మరణార్థం సీడి ఆవిష్కరణ

చండూరురూరల్,జనవరి4,ప్రభాతవార్త:

మండలంలో గల పుల్లెంల గ్రామానికి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు పాక హనుమంతు ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో మర ణించిన విషయం తెలిసిందే. స్మరణార్థంగా ఆయన జీవితం-త్యాగాలను గుర్తు చేస్తూ సింగర్ మనసుపాట మహేష్ ప్రత్యేకంగా ఒక సీడీని రూపొందించారు.ఈ సీడీని పాక సంతాపసభ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆవిష్కరించారు.ఈ గీతానికి గంట నగేష్ రచన చేయగా,మనసుపాట మహేష్‌తోపాటు,జనం పాట జగన్ గానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ పాక హనుమంతు చేసిన త్యాగాన్ని ఎంతగా పొగిడినా తక్కువేనని పేర్కొన్నారు.ఆయన జీవితం అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.సీడి ఆవిష్కరణ కార్యక్రమం లో బొమ్మరబోయిన వెంకన్న,కలకొండ సంజీవ,కొప్పు సంజీవ,మోగుదాల సైదమ్మ,ఎర్ర సాయికుమార్,డప్పు రమేష్,ఇరిగి మధు,తోటకూరి వెంకటేష్,సీత రాజు,అల్లపురం సత్తయ్యతోపాటు సిపిఐ ప్రజానాట్యమండలి కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ వ్యవస్థఅస్తవ్యస్తం పట్టించుకోని అధికారులు...

చింతపల్లి,జనవరి4,ప్రభాతవార్త :

బి సి కాలనిలో డ్రైనేజీపనులను నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రతిరోజు విధిగా డ్రైనేజీ నిర్వహణ చేపట్టాల్సిన అధికారులు అలసత్వం వహిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డ్రైనేజీ నిర్మాణ క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణ చేపట్టకపోవడంతో సక్రమంగా కొనసాగడం లేదని గ్రామంలో విమర్శలు వినిపిస్తున్నాయి.డ్రైనేజీలు నిండి రోడ్డుపై మురుగు నిలుస్తుండటంతో మురుగునీరుతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డ్రైనేజీ నీరుతో దోమలు,ఈగలు, పందులు సైతం వీరవిహారం చేస్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.బీసీ కాలనీలో డ్రైనేజీ వాటర్ పోవడానికి మోరీలు నిర్మించి 5 సంవత్సరాలు గడుస్తున్నా,ఆ వాటర్ ఇండ్ల పక్కనే నిలుస్తూ ,అక్కడే పందులు స్వైర విహారం చేస్తుండడం,ఆ పందుల గుంపులు రహదారి వెంబడి వస్తున్న వాహనాలకు అడ్డు తగలడం,వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నామని,పందుల స్వైర విహారంతో దోమల బెడద ఎక్కువగా మారి అనారోగ్య పాలవుతున్నామని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.దోమలు,ఈగలు ఇండ్లలోకి రావడంవలన ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాయంత్రం అయితే చాలు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి.ఇటీవలే కురిసిన వర్షాలకు డ్రైనేజీ పూర్తిగా పాడైపోయింది. దీంతో సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉంది.ప్రజలు దోమల బెడదతో మరింత కష్టాలు ఎదుర్కొంటున్నారు.మురుగునీరు పోవడానికి కొన్నిచోట్ల కాలువలు ఉన్నా

## రాజపేట తండాలో ఉచిత దంత వైద్య శిబిరం




మర్రిగూడ జనవరి 04ప్రభాతవా

మర్రిగూడ మండలం రాజపేట తండా గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మాజీ సర్పంచ్ మారగోని వెంకటయ్య యాదవ్ సమక్షంలో నల్లగొండ అద్విక్ దంత వైద్యశాల సౌజన్యంతో ఏర్పాటు చేశారు. డాక్టర్ యామా అజయ్ కుమార్, వైష్ణవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామానికి చెందిన పలువురు రోగులను పరీక్షించారు. పిప్పి, గార, పాచి, ఎత్తు పళ్ళు, వంకర పళ్ళు వంటి దంత సంబంధిత సమస్యలను వైద్యులు పరిశీలించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అత్యవసర శస్త్రచికిత్స అవసరమైన రోగులను నల్లగొండకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తామని వైద్య నిపుణులు, నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు చేరుపల్లి ఈశ్వర్, మల్లేష్, నరేష్, రాజు, జయప్రకాష్, భాస్కర్, బుచ్చప్ప, బాబు, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## తీరిన నీటి కష్టాలు.. రంగంలోకి దిగి సమస్య పరిష్కరించిన సర్పంచ్

మర్రిగూడ జనవరి 04 (ప్రభాత వార్త)



:శివన్నగూడ గ్రామంలోని 6వ వార్డు ప్రజలు గత రెండేళ్లుగా ఎదుర్కొంటున్న తీవ్రమైన మంచినీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వార్డులో నీటి సరఫరాలో ఉన్న సాంకేతిక లోపాలను గుర్తించిన సర్పంచ్ రాపోలు యాదగిరి తక్షణమే స్పందించి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ పంచాయతీ సిబ్బందిని రంగంలోకి దించి యుద్ధప్రతిపాదికన మరమ్మతు పనులు చేపట్టించారు. పైపులైన్లలో ఏర్పడిన అడ్డంకులను తొలగించి, నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో రెండేళ్లుగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కొద్ది గంటల్లోనే ఉపశమనం లభించింది. సమస్య పరిష్కారమవడంతో వార్డు ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాపోలు యాదగిరి మాట్లాడుతూ, గ్రామ ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడమే తమ మొదటి ప్రాధాన్యతని తెలిపారు. గ్రామంలో ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు సతీష్, బర్ల మంగమ్మ, శంకరయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుంటే పెట్రోల్ లేదు

మర్రిగూడ, జనవరి 4 :ప్రభాతవా

రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు నల్గొండ జిల్లా పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. హెల్మెట్ ధరించకుండా టూవీలర్‌పై పెట్రోల్ బంక్‌కు వచ్చిన వారికి పెట్రోల్ పోయించరాదని జిల్లా పోలీస్ యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (విదిళితీ) గణాంకాల ప్రకారం గత కొద్ది సంవత్సరాల్లో జరిగిన రోడ్డు ప్రమా దాల్లో సుమారు 31.5 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల చిన్న ప్రమాదాల్లోనే తీవ్ర తలగాయాలు పాలై మృతి చెందుతున్నట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో 2026 జనవరి నెల మొత్తం నిర్వహించనున్న"నేషనల్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ - 2026" కార్యక్రమంలో భాగంగా, జనవరి 7, 2026 నుంచి ఈ నిబంధనను కఠినంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ॥ ఎస్పీ శరత్ చంద్ర పవార్, ।శిళీ పెట్రోల్ బంక్ యజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయంతో హెల్మెట్ వినియోగంపై అవగాహన పెరిగి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని పోలీసులు భావిస్తున్నారు. కావున మర్రిగూడ మండల ప్రజలందరూ, ఇంటి నుండి టూవీలర్‌పై బయటకు వెళ్లే సమయంలోనే కాకుండా రైతులు పొలాలకు వెళ్లే సమయంలో కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.




## పెద్దగాని రాములు ఆరో వర్థంతి

మర్రిగూడ/గట్టుప్పల్ జనవరి 04 ప్రభాతవా



గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఎం సీనియర్ నాయకుడు, గీత కార్మిక సంఘం నాయకుడు పెద్దగాని రాములు ఆరో వర్థంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం గట్టుప్పల మండల కమిటీ సభ్యుడు కర్నాటి సుధాకర్ మాట్లాడుతూ, పెద్దగాని రాములు గీత కార్మికుల హక్కుల కోసం, పేద ప్రజల పక్షాన చివరి శ్వాస వరకు పోరాడిన నిజమైన ప్రజానాయకుడని కొనియాడారు. సిపిఎం పార్టీ బలోపేతం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ, ఖమ్మం రాములు, సిపిఎం సీనియర్ నాయకులు ఎండి రబ్బాని, రైతు సంఘం నాయకులు ముసుకు బుచ్చిరెడ్డి, బొబ్బల చంద్రయ్య, కర్నాటి యాదయ్య, దుబ్బాక శంకరయ్య, ఖమ్మం పెద్ద యాదయ్య, పసుపుల తిరుపతయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఇందుర్తి మేటి చందాపురంలో సీఐటీయూ గ్రామ సమన్వయ కమిటీ



మర్రిగూడ, జనవరి 4 (ప్రభాతవా

మర్రిగూడ మండలం ఇందుర్తి మేటి చందాపురం గ్రామపంచాయతీలో ఆదివారం సీఐటీయూ గ్రామ సమన్వయ కమిటీని ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్పుల యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల ఉద్యమాలకు సీఐటీయూ గ్రామ కమిటీలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చి"వికసిత్ భారత్ రోజ్గార్ యోజన్"గా కొత్త చట్టాన్ని అమలు చేయడం ప్రజావ్యతిరేక చర్య అని విమర్శించారు. రైతులకు నష్టం కలిగించే విద్యుత్ సవరణ చట్టాలను కూడా రద్దు చేసే వరకు గ్రామస్థాయి నుంచి ఐక్య పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కార్మికుల నూతన సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా: మందడి అనంతలక్ష్మి కోకన్వీనర్‌గా: వారాల శో భకమిటీ సభ్యులుగా: అయితగోని సరిత, లపైంగి దుర్గమ్మ, ఏర్పుల దుర్గమ్మ, గిరి యాదమ్మ, ఎండి షబానా, ఊరుపాక నరసింహ, ఊరుపాక బిక్షమయ్య, ఏరుకొండ రాఘవేంద్రలను ఎన్నుకున్నారు. గ్రామ స్థాయి నుంచి కార్మికుల సమస్యల పరిష్కారానికి, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు ఈ కమిటీ ముందుండి పనిచేస్తుందని నాయకులు తెలిపారు.



# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, జనవరి 04, ప్రభాతవార్త :** సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. చిట్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన పెద్దకాపర్తి గ్రామసర్పంచ్ కాటం వెంకటేశం ఆదివారం తన కార్యవర్గంతో కలిసి నకిరేకల్‌లోని ఎమ్మెల్యేను తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ పాలనలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వెంటనే స్పందించే విధంగా పనిచేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఏవైనా



సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకు రావాలని, తన వంతుగా పూర్తి సహకారం అందించి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు జోగు సురేష్ ( తాళ్లవెల్లంల), ప్రధానకార్యదర్శి ఆవుల సునీత యాదయ్య (సుంకెనపల్లి), కార్యదర్శి మిర్యాల వెంకటేశం (నేరడ), కోశాధికారి కోన్ రెడ్డి మహిపాల్ రెడ్డి (వనిపాకల), చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్, ఎలికట్టె సర్పంచ్ సాగర్ల యాదమ్మ యాదయ్య, బొంగోనిచెర్వు సర్పంచ్ కట్ట ఆశయ్య, పిట్టంపల్లి సర్పంచ్ అందె అండాలు రాములు తదితరులు పాల్గొన్నారు.




# బి ఆర్ ఎస్ హయాంలోని మున్సిపాలిటీ అభివృద్ధి

## : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, జనవరి 4, ప్రభాతవార్త** చిట్యాల మున్సిపాలిటీలో గత ప్రభుత్వం బిఆర్ సహాయం లోనే అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలోని ఎనిమిదో వార్డు పరిధిలోని చంద్రపురి కాలనీలో అధికార కాంగ్రెస్ పార్టీ పల్యాల బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారుల వచ్చిననాటి నుండి బాకీ ఉన్న మొత్తాన్ని కార్డు రూపంలో క్లుప్తంగా వివరిస్తూ ప్రజలకు వివరించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 30 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామం, కుల సంఘ భవనాలు పనులను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో జరిగిన అభివృద్ధి ప్రస్తుత ప్రభుత్వము జరిగిన అభివృద్ధి చేసుకొని వచ్చే ఎన్నికలలో ఓట్లు వేయాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కందాటి రమేష్ రెడ్డి, ఆవుల ఆనంద్, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, ఆగు అశోక్, జిట్టా శేఖర్, తదితరులున్నారు.

# ప్రొఫెసర్ ఎం ఎం రెడ్డి మృతి పట్ల పలువురి సంతాపం

**చిట్యాల, జనవరి 4, ప్రభాతవార్త**



పట్టణానికి చెందిన ప్రొఫెసర్ ముప్పా నరసింహారెడ్డి అనారోగ్యం తో ఆదివారం తెల్లవారుజామును మృతి చెందారు. యాదాద్రి జిల్లా పోచంపల్లి లో గల స్వామి రామానంద తీర్థ ఇనిస్ట్యూట్ కు చైర్మన్గా వ్యవహరిస్తూ ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య లు ఎం ఎన్ రెడ్డి భౌతిక కాయంపై పూలమాలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపురి కృష్ణ, ఇబ్రహీం, ఏర్పుల పరమేష్ బొబ్బల రామ్ రెడ్డి, జిట్టా నగేశ్, బొబ్బల శివశంకర్ రెడ్డి, బండా శ్రీశైలం, అవిశెట్టి శంకరయ్య, కందాటి రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# గౌడ విద్యార్థులకు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉపకార వేతనాల అందజేత

**చిట్యాల రూరల్, జనవరి 04, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన ఎనిమిది మంది గౌడ విద్యార్థులు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామ శివారులోని కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో నిర్వహించిన ట్రస్ట్ 20వ ఉపకార వేతన పంపిణీ కార్యక్రమంలో విద్యార్థులు గోపగోని రమ్య, గడ్డం లాస్య, బొడిగె స్ఫూర్తి, కావలి పూజ, అంతటి పూజిత, బందారపు అక్షిత, గోపగోని శివ, బొడిగె కౌశిక్‌లు ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ఈ.వి. నారాయణ, ట్రస్ట్ ప్రతినిధుల చేతుల మీదుగా నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ.వి. నారాయణ



మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సమాజానికి ఉపయోగపడే స్థాయికి ఎదగాలని సూచించారు. చదువుతో పాటు సేవా భావన, సామాజిక బాధ్యతను అలవర్చుకోవడం అవసరమని తెలిపారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన గౌడ విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్యకు దూరం కాకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఈ ఉపకార వేతనాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పదవ తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ఈ ట్రస్ట్ గత రెండు దశాబ్దాలుగా ఉపకార వేతనాల కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగి స్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బొడిగె అంజయ్య గౌడ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డిండి యువత చేయూత

**డిండి, జనవరి 4, ప్రభాతవార్త,.**

ముగ్గురు మృతుల కుటుంబాలకు డిండి యువత చేయూత ఫౌండేషన్ తరుపున ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే డిండి పట్టణంలో ఇటీవల మృతి చెందిన యార్వ రాజు, పొలం సత్తయ్య, కాంపల్లి పద్మ కుటుంబ సభ్యులకు చేయూత ఫౌండేషన్ తరుపున 10000/ చొప్పున ఆర్థిక సహాయం అందించారు.



# నూతన సర్పంచ్లను సన్మానించిన బిల్యా నాయక్

**డిండి, జనవరి 4, ప్రభాతవార్త,** నూతనంగా గెలిచిన ఎర్ర గుంట పల్లి సర్పంచ్ మల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావతి బిల్యా నాయక్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డిండి మండలం లోని నూతనంగా గెలిచిన ఎర్రగుంట పల్లి సర్పంచ్ మల్ రెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమం లో మాజీ ఎంపీపీ ఎర్ర నర్సింహా, బిట్ల శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పేట వెంకటయ్య, దేప శ్రీధర్ రెడ్డి, కళావతమ్మ, కడారి రామకృష్ణ,వెంకటయ్య, శ్రీధర్ రెడ్డి, కేతావత్ హరిలాల్ నాయక్, మోతిరాం నాయక్, జైపాల్ నాయక్ , నాగార్జుననాయక్ తదితరులు ఉన్నారు.



# కుమారస్వామి మృతి పట్ల సంతాపం తెలిపిన సర్పంచ్,నాయకులు

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 04** పెట్పల్లి పట్టణానికి చెందిన అంతోజు కుమార స్వామి అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నార్కెట్పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, గ్రామ పెద్దలు, ఆయన మృత



దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భవిష్యత్తులో ఏ అవసరమున్న మేము ఉన్నామని వారి కుటుంబానికి ధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీటీసీల పురం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాసరెడ్డి, తోమటిపల్లి రాజు,మహేందర్ రెడ్డి,రాగిరి శివశంకర్, గెల్లి మల్లేష్, కల్లూరి నాగరాజు శంకర్,సైదా శ్రీనివాస్ చారి,తో గురువెల్లి నాగరాజు, సూరబోయిన ప్రసాద్, సంజీవరెడ్డి,రాచకొండ సాయి, పాల్గొన్నారు.

# మెగా క్రీడోత్సవాన్ని విజయవంతం చేయాలి

**చిట్యాల, జనవరి 4, ప్రభాతవార్త**


గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు సంసత్ కే మహోత్సవ్ సమావేశాన్ని ఆదివారం చిట్యాల లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ ప్రధానమంత్రి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ మండల, జిల్లా స్థాయిలో పార్లమెంటు పరిధిలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల లోని యువకులు లో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో ఉన్నటువంటి చెత్త డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. తక్షణమే యార్డును తొలగించాలని లేనట్లయితే పార్టీ ఆధ్వర్యంలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, నకరికంటి మొగులయ్య, కూనూరు సంజయ్ దాస్ గౌడ్, మండల వెంకన్న, మాస శ్రీనివాస్, కంబాలపల్లి సతీష్, చికిలంమెట్ల అశోక్, కన్నెబోయిన మహలింగం, కూరెళ్ళ శ్రీనివాస్, పల్లె వెంకన్న, రుద్రవరం లింగస్వామి, కందాటి చంద్రారెడ్డి, కన్నెబోయిన మురళి తదితరులు ఉన్నారు.

నల్లగొండ వార్త

# కౌన్సిలర్ అభ్యర్థుల ఖరారులో మంత్రి కోమటిరెడ్డిదే తుది నిర్ణయం

## అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేసిన గెలిపించుకోవాలి

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి





**నల్గొండ టౌన్ జనవరి 04, ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల ఖరారులో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిదే తుది నిర్ణయమని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు, అన్ని వార్డుల బూత్ ఇన్చార్జీలు, ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ల టికెట్ కేటాయింపు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిదే తుది నిర్ణయమని, ఆయన నిర్ణయానికి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని అన్నారు. వార్డు కౌన్సిలర్ల పార్టీ టికెట్ కేటాయింపుకు సంబంధించి ఇప్పటివరకు ఎవ్వరికీ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఎవరికి వచ్చిన పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. నల్గొండ పట్టణంలో 48 వార్డులు ఉండగా రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించిన తర్వాత గెలుపొందే వారికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో వార్డు కౌన్సిలర్ల అభ్యర్థులను ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రిజర్వేషన్ ఖరారు అయినట్లు, సీట్లు కేటాయించినట్లు సోషల్ మీడియాలో కొందరు తప్పుడు పోస్టులు పెడుతూ అయోమయానికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు. వీటిని పార్టీ శ్రేణులు ఎవరు నమ్మవద్దు సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులో మంత్రి కోమటిరెడ్డి గారికి సంబంధించి సోషల్ మీడియా గ్రూపు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ కార్య క్రమాలను వివరించాలన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వొద్దని సూచించారు. నల్గొండ పట్టణంలో అన్ని వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరిగేటప్పుడు ప్రజలకు కొంత ఇబ్బందులు తలెత్తుతాయని, వీటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఉందన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ఓటర్ల జాబితాలో వార్డుల ఓటర్లు ఇతర వార్డులో, ఇతర వార్డుల ఓటర్ల జాబితా మన వార్డులలో పడినప్పుడు వీటన్నింటినీ మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఓటర్ల జాబితా పై మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సవరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలకు సంబంధించి ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, బూత్ ఇన్చార్జీలు, ముఖ్య నాయకులు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పలువురు మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జీలు, పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఏపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎంపిక

**చిట్యాల రూరల్, జనవరి 03, ప్రభాతవార్త :**



జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి వలిగొండ ఈశ్వర్ ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యాడు. ఈనెల 3, 4 తేదీల్లో నల్గొండలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) లో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఈనేపథ్యంలో చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థి ఉద్భవిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం విభాగంలో మనిషి రక్త శుద్ధి యంత్రం (డయాలిసిస్) అంశంపై రూపొందించిన నమూనాను ప్రదర్శించారు. ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన అధికారులకు ప్రదర్శన ప్రయోజనాలను సమగ్రంగా వివరించారు. దీంతో వారు విద్యార్థి వలిగొండ ఈశ్వర్, సహకారం అందించిన ఫిజికల్ సైన్స్ టీచర్ బి. గోపాల్ రెడ్డి రూపొందించిన ప్రదర్శనను జిల్లాస్థాయి ప్రథమ బహుమతిగా ఎంపిక చేసి, వారిని అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఈశ్వర్ కు జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి షీల్డ్ ను బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని విద్యార్థి చెప్పారు. ప్రదర్శన రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థి ఈశ్వర్ తో పాటు గైడ్ టీచర్ బి. గోపాల్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి వ్యాస రచనా పోటీలో ఎన్జీ కళాశాల విద్యార్థిని విశేష ప్రతిభ

## వ్యాసరచన పోటీలో రాష్ట్రస్థాయిలో 4వ స్థానం

## ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ వెల్లడి



**నల్గొండ టౌన్ జనవరి 04, ప్రభాతవార్త:** భారతదేశంలో తొలి ఉపాధ్యాయురాలిగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా మహిళల విద్య, సాధికారత, వితంతు వివాహాల ప్రోత్సాహం ద్వారా స్త్రీ జనోద్ధరణకు జీవితాంతం అంకితమై పనిచేసిన మహనీయురాలు మాత సావిత్రిబాయ్ పూలే 195వ జయంతి సందర్భంగా, మంథని మస్తవ్యులైన పుట్టా లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గత నెల 28122025 న రాష్ట్రస్థాయి వ్యాస రచనా పోటీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వ్యాస రచనా పోటీలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థినులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీలో నల్లగొండ జిల్లాలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి బి.ఏ. మొదటి సంవత్సరం విద్యార్థిని కుమారి పెరుమళ్ల నిశ్చల పాల్గొని, కన్సోలేషన్ బహుమతిలో ప్రథమ స్థానంతో పాటు రాష్ట్రస్థాయిలో నాల్గవ స్థానం సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచింది. మాత సావిత్రిబాయ్ పూలే ఆశయాలు, మహిళా విద్య ప్రాముఖ్యత, సామాజిక సమానత్వం, స్త్రీ సాధికారత వంటి అంశాలపై విద్యార్థిని నిశ్చల రాసిన వ్యాసం న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకున్నదని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టా లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టా మధు చేతుల మీదుగా విద్యార్థిని కుమారి పెరుమాళ్ల నిశ్చల కు రూ.5,000/ వేల నగదు బహుమతి, ప్రశంసా పత్రం మరియు మెమొంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ప్రముఖులు మాత సావిత్రిబాయ్ పూలే చేసిన సేవలను స్మరించుకుంటూ, మహిళా విద్య ద్వారానే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు విద్యార్థినుల్లో సామాజిక చైతన్యాన్ని, రచనా నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ గొప్ప విజయానికి గాను విద్యార్థిని కుమారి పెరుమళ్ల నిశ్చలను నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి)ప్రిన్సిపాల్ ఉపేందర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయం కళాశాల ప్రతిష్ఠను రాష్ట్రస్థాయిలో మరింత పెంచిందని వారు తెలిపారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి మాస కల్యాణం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 04**

నార్కెట్పల్లి మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపులాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానంలో పౌర్ణమి సందర్భంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వారి జాల వేణుగోపాలస్వామి మాస కళ్యాణం అత్యంత కన్నుల విందుగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని కనులారా వీక్షించారు అర్చకులు వేదమంత్రాల పారాయణం మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు కార్యనిర్వహణ అధికారి పర్యవేక్షణలో అత్యంత భక్తి శ్రద్ధలతో కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రతినెల పౌర్ణమి రోజు మాస కళ్యాణం, రోహిణి నక్షత్రం రోజు సుదర్శన హోమం, ఆరుద్ర నక్షత్రం రోజు రామలింగేశ్వర స్వామి రుద్రాభిషేకములు, అన్న అభిషేకములు, అభిషేకములు శాస్త్రోక్తంగా నిర్వహిస్తూ ఉంటారు. కార్య క్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కోరారు.



# అపూర్వంగాపూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నేరేడుచర్ల జనవరి 4 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోని పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలలో 2001 సంవత్సరంలో విద్య నభ్యసించినపదవతరగతి పూర్వ విద్యార్థులు అపూర్వంగా సమ్మేళనాన్ని నిర్వహించారు, అప్పటి విద్యార్థిని విద్యార్థులు బాల్య స్మృతులను, తీపి గుర్తులను, విద్యనుభ్యసించిన రోజులను ఆనందోత్సాహతో గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగాగడిపారు, అప్పటి ప్రధా నోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి ఉపాధ్యాయులు పి చంద్రరెడ్డి ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు లను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు, తమ ఉన్నతకి కారణమైన పాఠశాలో మౌలిక వసతుల కల్పనకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు ,ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిహెచ్ నాగయ్య పిల్లలమర్రి నరేష్ చందమల్లసురేష్ ఇంజమూరి సైదులు చిన్న సైదులు నాగేశ్వరరావు వగ్గు రవి వీరయ్య ఎల్ రవి జి రాంబాబు జనార్ధన్ మేడి శేఖర్ బచ్చలకూరి అరుణశ్రీ శాంతి సరిత మంగతాయారు విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

**బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు నిరాధారణమైనవి.సందిగారి బస్వయ్య**

బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త :



శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్దమా అని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్య సవాలు విసిరారు. ఆదివారం మండల పరిధిలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలపై విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆలయ అభివృద్ధి జరిగింది తప్ప బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. బీబీనగర్ నుంచి పడమటి సోమవారం డబుల్ రోడ్డు నిర్మాణం త్వరలోనే పూర్తి చేయనున్నట్టు తెలిపారు. ఆలయ అభివృద్ధి దాతల సహకారం, ప్రభుత్వ నిధులతో అంచెలంచెలుగా అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. 50 లక్షల సిజిఎఫ్ నిధులతో త్వరలోనే గాలిగోపురం నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సి జి ఎఫ్ రూ.32 లక్షల, దాతల సహకారంతో ఆలయ పునర్ నిర్మాణం పనులను చేపట్టినట్టు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు పేర్లు ఇస్తే శిలాఫలకాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధి చెందడం లేదనే వాదనను, బీఆర్ఎస్ నాయకుల అసత్య ఆరోపణలను మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల కాలంలో ఆలయ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని, దాతల సహకారంతోనే ఆలయం అభివృద్ధి చెందిందన్నారు. గత ప్రభుత్వంలో దాతలు ఇచ్చిన నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. చేసిన పనులకు వచ్చిన నిధులకు పొంతన లేదని విమర్శించారు. ఆలయ అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ చర్చకు సిద్ధంగా ఉందని మా హయాంలో చేసిన అభివృద్ధి పనులను వెల్లడిస్తామన్నారు. ప్రభుత్వం, ఎండోమెంట్ టెక్నికల్ సమస్యలతో పూర్తిస్థాయిలో కమిటీ వేయడంలో సమస్యలు తలెత్తాయని తెలిపారు. త్వరలోనే ఆలయానికి పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని డబల్ రోడ్డు నిర్మాణానికి గత ఎంపీపీ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పుకున్న ఒక్క అడుగు ముందుకు కూడా సాగలేదని త్వరలోనే భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి డబుల్ రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయం గతంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగింది తప్ప ఏనాడు కూడా ఆలయ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిన దాఖలాలు లేవని అన్నారు. ఆలయం అభివృద్ధి ఒకేసారి జరగదని దశలవారీగా ఆలయం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గతంలో దాతలు ఇచ్చిన విరాళాల పేర్లు ఎక్కడ పెట్టకపోవడం వల్లనే దాతలు ముందుకు రావడం లేదని తెలిపారు. గతంలో దాతలు ఇచ్చిన విరాళాల వివరాలు తెలిపినచో వారి పేర్లు లతో బోర్డు లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ సందిగారి బసవయ్య, కమిటీ సభ్యులు ఆలేటి బాలరామ్, నడికుడి వెంకటేశ్, మాజీ ఆలయ చైర్మన్లు యర్రబోతు శ్రీనివాస్ రావు, బొమ్మగోని బసవయ్య, ఆల్వ వీర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ రామకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి రామ్ కొండల్, నాయకులు వాకిటి యాదిరెడ్డి, సందిగారి రవి శేఖర్, ఎలిమినేటి కిషోర్ రెడ్డి, కుంభం సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన బుర్రి బాలచందర్



బీబీనగర్ జనవరి 4 ప్రభాతవార్త:

నూతన సంవత్సర సందర్భంగా ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి లను మండలంలోని పడమటి సోమారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సేవ దళ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ ఆదివారం వారి నివాస గృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. 2026 నూతన సంవత్సరంలో భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గాంధీభవన్ నాయకులు పాల్గొన్నారు.

## గొరిగే నరసింహ మరణం హమాలీ సంఘానికి తీరని లోటు

రామన్నపేట, జనవరి 4 ప్రభాతవార్త

రామన్నపేట పట్టణ మాజీ ఎం.పీ.టీ.సీ, ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా ఉపాధ్యక్షులు, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే నరసింహ మర్నణ హమాలీ సంఘానికి తీరనిలోటని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. ఆదివారం రామన్నపేట లో మండల కేంద్రంలో జరిగిన గొరిగే నర్సింహ దశదినకర్మలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబానికి చెందిన నరసింహ గత 30 సంవత్సరాలుగా సివిల్ సప్లై కార్పొరేషన్ లో హమాలిగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ హమాలీ సంఘం నాయకునిగా పనిచేస్తూ అనేక పోరాటాలు నిర్వహించారని, రామన్నపేటలో ఎంపీటీసీగా ప్రజలకు సేవలు అందించి అందరి మన్ననలను పొందారని ఆయన అన్నారు. గొరిగే నరసింహ మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి ఉట్కూరి నరసింహ, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బత్తుల సత్యం, ప్రధాన కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, గొరిగే శంకరయ్య, పురుగుల రవి, స్వామి, అంజయ్య, పురుగుల శ్రీను, రవి, మహేష్, రమేష్, జీడయ్య, నగేష్, బాలరాజు ఉప్పలయ్య హమాలీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చివేసిన ఆటో యూనియన్ సభ్యులు

రామన్నపేట, జనవరి 4 ప్రభాతవార్త



మండలంలోని ఎన్నారం గ్రామంలో ఉన్న అమ్మనబోలు రోడ్డులోని ప్రమాదకరమైన గుంతలను శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి పోసి పూడ్చి తాత్కాలిక మరమ్మతులను చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు తుర్కపల్లి ఉప్పలయ్య మాట్లాడుతూ మోకాళ్ళ లోతు గుంతలు ఉండడం మూలంగా ఆటోలను సక్రమంగా నడపలేకపోతున్నామని, ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలిక మరమ్మత్తులను స్వయంగా డ్రైవర్లము కలిసి చేశామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే గుంతలను పూడ్చి శాశ్వత పరిష్కారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బూడిద ఎల్లయ్య, బొంగు బిక్షపతి, నరసింహ, బొక్కొనిగూడెం నరసింహ, యాదాసు నరసింహ, మంద సంజీ తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో పలువురు చేరిక



బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త

:మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రాయరావుపేట కాంగ్రెస్ సర్పంచ్ రెబల్ అభ్యర్థి నాశబోయిన సాయి ముదిరాజ్ , రెండో వార్డ్ సభ్యులు బొర్ర వెంకటేష్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, సీపీఎం పార్టీకి చెందిన నాయకులు50 మంది నాయకులు, బిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, చినాల వెంకటేష్ యాదవ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుమన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ బైక్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి

వలిగొండ జనవరి 4 ప్రభాతవార్త :



లారీ బైక్ ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని నరసాపురం ఆవాస గ్రామం బోరబండ గూడ వద్ద వలిగొండ తొర్రూర్ రోడ్డుపై చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు మోత్కూర్ మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన కుక్కల సాయికిరణ్ (19), దాచారం గ్రామానికి చెందిన బోళ్ల దీక్షి త్ (21) ఇద్దరు స్నేహితులు తమ పల్సర్ బైక్ గిటీ07బీత్9040పై భువనగిరికి వెళ్లి తిరిగి వస్తుండగా ఇసుక రాడ్ల లోడ్ తో వస్తున్న లారీగిటీ02గిత్7312 ఢీ కొనడంతో లారీ వెనుక టైర్ల క్రింద ఇద్దరు యువకులు పడి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం తెలిసిన ఎస్సై యుగంధర్ గౌడ్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని కృతదేహాలను రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుని తండ్రి కుక్కల యాదగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త:

మండలంలోని గూడూరు గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కొడే బిక్షపతి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తమ వంతు సాయంగా 10,000/ రూపాయల ఆర్థిక సాయం అందజేసిన గూడూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ , ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ పాలకవర్గం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాష బోయిన బాల ప్రసాద్, రామిడి కుమార్ రెడ్డి, అంకర్ల శ్రీనివాస్ ముదిరాజ్, దొనకొండ శ్రీరాములు, బింగి సంజయ్ కుమార్,తుర్పు నూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూర్ రాణి శ్రీనివాస్ గౌడ్, కసగోని అరుణ సత్యం గౌడ్, బింగి లావణ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం

**మాడుగులపల్లి, జనవరి 04ప్రభాత వార్త**

ఇందిరమ్మ రాజ్యం లోనే అసలైన పేదలకు న్యాయం జరుగుతుందని,నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన గజలాపురం సర్పంచ్ బ్రాహ్మణుల రోజా వెంకట్, ఉప సర్పంచ్ ఉగ్గిడి సన్యారాయణ యాదవ్ లను శాలువాతో సత్కరించి అభినదించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,అదే స్ఫూర్తి తో రాబోయే ఎంపిటీసీ, జెడ్పి టీసీ ఎన్నికలలో, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు లబ్ధిదారులకు అందేలా చ రాజ్యం లో, ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి, సొంత ఇంటి కలను నెరవేర్చే బాధ్యత తీసుకుంటామన్నారు. కార్యక్రమం లో,కాంగ్రెస్ నాయకులు నాగ చారి,వార్డు సభ్యులు తదితర ులున్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కండి నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్

**మిర్యాలగూడ, జనవరి 4. ప్రభాతవార్త:.**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని యువజన కాంగ్రెస్ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ అన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల బారాసపాలను అర్థం చేయడంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తల పాత్ర కీలకమని అదే స్ఫూర్తితో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డులలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు, ఓటర్లకు చేరువై ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్(ప్రజా) ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం చేయాలన్నారు. సంక్షేమ పథకాల



లబ్ధిదారులే ప్రచార ప్రచారకర్తలుగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ పై యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసి క్రియాశీలకంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఫర్వేజ్ ఖాన్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు నకిరేకంటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి కోదాటి అనిల్, పెద్దమామ వెంకన్న, పోలిశెట్టి అజయ్,జాస్తి అమర్ చౌదరి, మునావర్ , సాయి తదితరులున్నారు.

# అమెరికా సామ్రాజ్యవాద దాడిని ఖండించాలి

**మిర్యాలగూడ, జనవరి 4 ప్రభాతవావైనిజులా**

అమెరికా అధ్యక్షుడు చేసిన సామ్రాజ్యవాద దాడిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సైదా నాయక్ లు తీవ్రంగా ఖండించారు. వెనిజుల పై దాడిని ఖండిస్తూ ఆదివారం డీ వై ఎఫ్ ఐ, ఎస్ ఎఫ్ ఐ ల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన వెనిజుల అధ్యక్షుడు నికోలాస్ మదురోతో పాటు, ఆయన భార్యను అమెరికా సైనికులు అరెస్టు చేయడం ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక చీకటి రోజు అని విమర్శించారు. స్వతంత్ర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం, ప్రజల తీర్పును కాలరాసి ప్రభుత్వాలను కూలదోసే కుట్రలు



చేయడం అమెరికా సామ్రాజ్యవాదానికి అలవాటుగా మారిందని, తక్షణమే మదురో దంపతులను విడిచి పెట్టాలని కోరారు.ఈ. కార్యక్రమంలో నాయకులు ఆశీర్వాదం, జయచంద్ర, దేవిలాల్,రాజు రవి వినోద్ కుమార్, గోపాల్, రంగ, వివేక్ తదితరులు పాల్గొన్నారు

# బీ ఆర్ ఎస్ లో చేరిన 47వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి అలీం

**మిర్యాలగూడ, జనవరి 4 ప్రభాతవార్త**



మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మిర్యాలగూడ కాంగ్రెస్ లో లకలుకలు బయట పడుతున్నాయి. పట్టణంలోని ఇస్లాం పుర, డాక్టర్స్ కాలనీ 47వ వార్డు కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి ఎంఏ రక్సా నా అలీం ఆదివారం బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు. తనతో పాటు 200 మంది వరకు అనుచరులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్ధార్థ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు గులాబి కండువాలు కప్పి బిఆర్ఎస్ లోకి ఆహ్వానించిన సిద్దార్థ మాట్లాడుతూ, త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక వార్డులు గెలిచి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ గెలుపుతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని, ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జునా చారి, ఎం డి మగ్ధుంపాషా, ఎండి ఇలియాస్ ఖాన్, ఎండి మాజీద్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, జాని, ఆసిం, ఎండి. షోయబ్, ఇమ్రాన్, మోయిద్, మునీర్, నాగభూషణం, గఫార్, సైదా, వెంకన్న, రఫిబాబ, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**మాడుగులపల్లి, జనవరి 04ప్రభాతవార్త**



విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో, మండలంలోని చిరుమర్తి గ్రామ సర్పంచ్ కూరెళ్ల నాగమణి వెంకటా చారి లను, ఘనంగా సన్మానించిన విశకర్మ సంఘం ప్రతినిధులు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,నా గెలుపుకు కృషి చేసిన గ్రామస్తులకు,విశకర్మలకు, తోటి మిత్రులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, గ్రామస్థుల సహకారం తో, గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధి కీ కృషి చేస్తానని తెలిపారు.

# సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి

**భువనగిరి రూరల్ జనవరి 4 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా సీపీఎం విస్తృత స్థాయి సమావేశం ఈనెల 10న పట్టణ కేంద్రంలోని దివ్య ఫంక్షన్ హాల్ ల్లో నిర్వహిస్తున్నట్లు పార్టీ ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ తెలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు హాజరవుతున్నట్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర పాలనా విధానాలు, త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలు,ప్రజా సమస్యలపై చర్చించడం జరుగుతుందని జహంగీర్ తెలిపారు




# బీజేపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**మిర్యాలగూడ, జనవరి 4 ప్రభాతవార్త**



సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఆదివారం బీజేపీ పార్టీ మిర్యాలగూడ టూ టౌన్ అధ్యక్షులు పెద్దబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 26వ వార్డు శాంతినగర్ కి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగవల్లులు అలంకరించారు. న్యాయనిర్ణేతలుగా గూడూరు పద్మజా రాణి, గార్లపాటి పావని, చెరుపల్లి ఉష, నాగమణి, శ్రావణిలు వ్యవహారించారు. సంస్కృతి సంప్రదాయాలని కొనసాగించడం తో పాటు మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత పెంచేందుకు ముగ్గుల పోటీలు ఉపాకరిస్తాయని పేర్కొన్నారు. అనంతరం విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు ముగ్గులు వేసిన మహిళలందరికి నిర్వాహకులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

# ప్రమాదాలకు కేరఫ్‌గా మాడుగులపల్లి చౌరస్తా

**.మాడుగులపల్లి, జనవరి 04ప్రభాతవార్త**



మాడుగులపల్లి మండల కేంద్రమైన,నార్కట్ పల్లి, అద్దంకి రహదారి, మాడుగులపల్లి చౌరస్తా ప్రమాదలకు కేరఫ్ గా నిలుస్తుందని, గత కొద్ది నెలల లోనే దాదాపు అదే గ్రామానికి చెందిన ఎనమిది మంది మృత్యువాత పడటం తో, గ్రామస్థులు, వాహన దారులు, పాఠశాల విద్యార్థులు రోడ్డు దాటాలంటేనే వణికి పోతున్నారని, కేవలం సర్వీస్ రోడ్డు లేక పోవడం, రహదారిపై కీ, శాపుల నిర్మాణం, రాత్రి పూట సిగ్నల్ లైట్స్ లేకపోవడం మండల కేంద్రానికి,గ్రామానికి ఎంట్రీలో, హైవే పై స్పీడ్ లిమిట్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయక పోవడం, సరైన సెంట్రల్ లైటింగ్ లేకపోవడం,కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. ఇకనైనా ప్రయాణికులకు కనీస బస్ సెల్టర్ ఏర్పాటు చేయాలనీ,తక్షణమే సర్వీస్ రోడ్డును వేయాలని , మూత్ర శాలలను కట్టించాలని, సాయంత్రం వేళ చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ఉండేలా చూడాలని.సీపీఎం మండల కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ ప్రభుత్వాన్ని, అధికారులకు కోరారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు విద్యార్థులు ఎంపిక

**మిర్యాలగూడ,జనవరి 4 ప్రభాతవార్త**



నల్గొండ డైట్ లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్, గణిత పర్యావరణ ప్రాజెక్ట్ ల ప్రదర్శన 202526 కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ ఇస్లాంపురం (ఉర్దూ మీడియం) పాఠశాల విద్యార్థులు రూపొందించిన ఎక్స్ ఫ్లోరింగ్ హైడ్రోఫోనిక్ సిస్టం అండ్ మైక్రో గ్రీన్స్ కల్టివేషన్ విత్ అవుట్ సాయిల్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయిలో నిర్వహించబడే సైన్స్ ఫెయిర్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్డే రాజు తెలిపారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనలో పాఠశాల ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఇష్రత్ ఫర్వీన్, విద్యార్థులు అఫీఫా , ఫౌజియా పాల్గొన్నారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.

# పనిచేసే నాయకులు.... ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు

### సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ





**గరిడేపల్లి, జనవరి 4, ప్రభాతవార్త :** ప్రజల కోసం పనిచేసే నాయకులు చనిపోయినప్పటికీ వారు ఎల్లప్పుడూ ప్రజల హృదయాల్లో జీవించే ఉంటారని సిపిఐ జాతీయ నాయకులు, జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో దివంగత సిపిఐ నాయకులు పోటు ప్రసాద్ స్థూపాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పాటుపడే ప్రతి నాయకుడు చరిత్రలో నిలిచిపోతారని, అటువంటి నాయకుడిని ప్రజలు ఎప్పుడూ మర్చిపోరని తెలిపారు. దేశంలో కమ్యూనిజం లేకుండా చేస్తామని మోడీ, అమిత్ షా ద్వయం బీరాలు పలుకుతున్నారని, కమ్యూనిజాన్ని అంతమొందించడం అంత సులువు కాదని ఆయన హితవు పలికారు. దేశంలోని పౌరులు అనుభవిస్తున్న అన్ని సౌకర్యాలతో పాటు బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కారం అయ్యాయి అంటే అందుకు కారణం కమ్యూనిస్టులే అని, వారు చేసిన పోరాట ఫలితాలతోనే పాలకులు దిగివచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ వెనుజులా దేశంపై అమెరికా చేస్తున్న దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అమెరికా దేశం నేడు ఒక ప్రపంచ నియంతగా ప్రవర్తిస్తుందని ప్రతినిత్యం ప్రపంచంలోని ఏదో ఒక దేశంతో కయ్యాలు పెట్టుకుంటూ ప్రపంచవ్యాప్తంగా అశాంతిని నెలకుతుందని ఆయన ఆరోపించారు. అమెరికా దేశ అధ్యక్షుడు ట్రంప్ అనేవాడు నేడు ప్రపంచానికి కంపుగా మారాడని, ఆ దేశం అనుసరిస్తున్న విధానాలను ప్రపంచంలోని అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. మొదట స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం పోటు ప్రసాద్కు ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఆది శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, సిపిఐ, సిపిఎం ఖమ్మం జిల్లాల కార్యదర్శి దండి సురేష్, నున్న రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధనంజయ నాయుడు, ఎల్లావుల రాములు, ఉస్తేల నారాయణరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, ఉస్తేల సృజన, కంబాల శ్రీనివాస్, దేవారం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, నంద్యాల రామ్ రెడ్డి, సాయిబెల్లి, పోర్లు కళావతి, పోటు చింటూ బాబు, కృష్ణ బాబు, మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య, రంగాపురం, గానుగ పంట సర్పంచులు కట్ట కళ్యాణి, కడియాల పద్మ, పోటు పూర్ణచంద్రరావు, అమరారపు పున్నయ్య, చిల్లంచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## పి.ఆర్.టి.యు. క్యాలెండర్ ఆవిష్కరణ

**మేళ్ళచెరువు జనవరి 04 ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ కార్యాలయములో పి.ఆర్.టి.యు. నూతన క్యాలెండర్ను యం.పి.డి.ఓ. ఖాజా అజ్గర్అలీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, పి.ఆర్.టి.యు. మండలశాఖ అధ్యక్షులు నాగేళ్ళ నరసింహారెడ్డి, ఆకుల కోటేశ్వరరావు, నరసింహారావుతో పాటు సంఘభాధ్యులు, అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధం

### బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 4, ప్రభాత వార్త :** రానున్న మున్సి పల్ ఎన్నికల్లో నియోజక వర్గం లోని హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీ ల లో అన్నీ స్థానాలకు పోటీ చేస్తామని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. బిజెపి పట్టణ అధ్య క్షులు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షత న ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మున్సి పల్ ఎన్నికలలో ప్రజా ఆశీర్వాదంతో పోటీ చేసి ఎక్కువ స్థానాలు గెలు పొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరా ల పాలన లో గతంలో ఇచ్చిన హామీలులో ఒక్కటైన పూర్తిగా అమలు కాలే దని విమర్శించారు. పట్టణం లో ఇదిగో ఇందిరమ్మ ఇల్లు అంటూ కాలం వెళ్ళదీస్తున్నారని అన్నా రు. పట్టణంలోని కొత్త పాత బస్టాండ్ లను కనీసం పట్టించు కునే దిక్కేలేదని, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్య స్తంగా ఉందని అన్నారు. మునిసిపాలిటీకి వచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం నుంచే వస్తాయ ని మున్సి పల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థు లను గెలిపిస్తే అభివృద్ధి ఎక్కువగా జరుగుతుందన్నారు. ఈ సమా వేశం లో నాయకులు చింతల పూడి ఉమామహేశ్వరరావు, తాళ్ల నరేందర్ రెడ్డి, కుందూరు కోటిరెడ్డి, ఇంటి రవి, జనిగల శ్రీనివాస్, గుండా గోపి, మేళ్లచెరు వు లక్ష్మణ్, కంటు నాగరా జు, పైడిమర్రి విజయ్, కొల్లోజు నాగేంద్ర చారి, బలవంత్ సింగ్, పులి నరసింహ, పందిళ్ళ పల్లి మురళి, కొమ్మగాని రామ చందర్, కల్లూరి నితిన్ తదితరు లు పాల్గొన్నారు.

## కోదండ రాముడికి పంచామృత అభిషేకాలు

### నేరేడుచర్ల డిసెంబర్ 4 ప్రభాతవార్త



శ్రీరాముడి జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా ఆదివారం నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామనరసింహ తేజ, వెద పండితుడు నరసింహల ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం స్వామివారికి అర్చన, విశేష పంచామృత అభిషేకాలు నీరాజనం మంత్రపుష్ప కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై 20 వ పాశురం పఠించి, ఆలయ ఆవరణలోని మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండంలో శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ యజ్ఞం చేశారు, ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు రాచకొండ మధుసూదన్, రాచకొండ నాగ మాధవరావు, ప్రముఖ వ్యాపారవేత్త మిర్యాల ప్రసాద్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, మాశెట్టి సైదయ్య, గెల్లీ రాంప్రసాద్, ఉమ్మడి సైదిరెడ్డి, సైదాచారి, గెల్లి లక్ష్మీనారాయణ, గరిణె వాసు,కొక్కండ్లవెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డితదితరులు పాల్గొన్నారు

## వీధుల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### మేళ్ళచెరువు జనవరి 04 ప్రభాతవార్త:

మండలములోని యర్రగట్టుతండాలో దోమలనివారణమందు పిచికారి కార్యక్రమాన్ని సర్పంచ్ సోమిరెడ్డి వీరారెడ్డి, కార్యదర్శి షేక్ మోసిన్ ప్రారంభించారు. ఈ సంధర్భముగా వారు మాట్లాడుతూ గ్రామములో పూర్తిస్థాయిలో దోమలను నివారించేందుకు వీధుల పరిశుభ్రతకు, మురికికాలువల పరిశుభ్రతకు అధికప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలంతా సహకరించాలని పురవీధులన్నీ పరిశుభ్రముగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమాలలో బాణోతు సైది, భూక్యా సునీత, బాణోతు పైది, తేజావత్ రఘురామ్, బాణోతు జాంమ్లా, అజ్మీర మమత, భూక్యా ప్రేమ్కుమార్, యరపలి వినోద్కుమార్, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీనర్సింహాస్వామికి అభిషేకములు, అర్చనలు

### మేళ్ళచెరువు జనవరి 04 ప్రభాతవార్త:



స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస ఉత్సవ 20వ రోజు కార్యక్రమాలలో భాగంగా గ్రామములో గల భక్తులంతా కలిసి భక్తిశ్రద్ధలతో బస్సుయాత్రలను నిర్వహించి పులిగడ్డ స్వయంభూ లక్ష్మినర్సింహాస్వామివారిని, నెమిలి స్వయంభూ వేణుగోపాల స్వామివారిని, మిట్టగుట్ట స్వయంభూ శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 20వ పాశుర గానం, పఠనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులందరికి వంగీపురం విజయలక్ష్మి ఉచిత అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నరగిరినాధుని రాఘవాచార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరా చార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, మృత్యుంజయ శాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీపై రోటవేటర్

### నేరేడుచర్ల జనవరి 3 ప్రభాతవార్త

వ్యవసాయ సాగు యాంత్రికరణ కు 40 నుండి 50 శాతం సబ్సిడీపై రోటవేటర్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి జావేద్ తెలిపారు. వాణిజ్యఅవసరాలకు కాకుండా సొంత వ్యవసాయ అవసరాల కొరకు ఉపయోగించే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 5 వ తేదీ సాయంత్రం లోగా స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు

## ఓటర్ల జాబితా సరి చేయాలి

### హుజూర్ నగర్ టౌన్, జనవరి 4, ప్రభాత వార్త :



మున్సిపాలిటీ ప్రకటించిన ఓటర్ జాబితా సక్రమంగా లేదని ఒక కుటుంబం ఓట్లు వేరే వేరే వార్డులలో వచ్చా యని వాటిని సరిచేయాలని పలువురు సిపిఎం నాయకులు కోరారు. ఆదివారం మున్సిపాలి టీ సీనియర్ అసిస్టెంట్ రామా రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ల కు ఓటరు జాబితా సవరణ గూర్చి వినతి పత్రం అందించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 వ వార్డులో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగి పోకుండా గతంలో ఉన్న విధంగా ఓటర్ల జాబితాను కొనసాగించాలని వార్డు నుండి వేరే వార్డులకు వెళ్లిన ఓటర్ల జాబితాను తక్షణమే సవరణ చేసి కొత్త లిస్టు రూపొందించా లని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ 14 వ వార్డు కార్యదర్శి రేపాకుల వీరస్వామి, ఇందిరాల రామకృ ష్ణ తుమ్మ కొమ్మ యోన, ఇంది రాల నరసింహారావు, నరేష్, జడ సాయి, రవి, రాజేష్, రేపాకుల నవీన్, శివ గోపి

# కమ్యూనిస్టులే ఆదర్శమూర్తులు



**రాజాపేట, జనవరి 4 ప్రభాతవా**

పేదల కోసం భూ పోరాటాలు చేసి భూములు పంచి ఆదర్శ మూర్తులుగా కమ్యూనిస్టులు పేరుపొందారని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు చిగుళ్ల లింగం అన్నారు. ఆదివారం రాజపేట మండలంలో బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జిట్ట రామచంద్రారెడ్డి (32) వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. జిట్టా రామచంద్ర రెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ళ లింగం మాట్లాడుతూ గ్రామములో భూ పోరాటాలు చేసి వందల ఎకరాల భూములు పేదలకు పంచిన వ్యక్తి జిట్ట రామచంద్ర రెడ్డి అని అన్నారు. గ్రామంలో రైతు సంఘాలు పెట్టి రైతుల సమస్యలు పరిష్కరించేవారని, కూలి సంఘాలు పెట్టి కూలీలకు కూళ్లు పెంచేవారని అన్నారు. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెద్దపెద్ద భూ సమస్యలు పరిష్కరించేవారని అట్లాగే ఏ పంచాయతీ అయినా గ్రామంలో మాట్లాడేవారని అన్నారు. ఇంత పెద్ద నాయకుడు కమ్యూనిస్టు పార్టీ ఉండడం వలన పేదల సమస్యలు పరిష్కరించబడ్డాయని అన్నారు. అట్లాగే గ్రామ రక్షణ కమిటీలో కీలకపాత్ర పోషించాలని కొనియాడారు. ఇప్పటి యువత కమ్యూనిజం వైపు నడవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ్య, ఒగ్గు కరుణాకర్, మూల హరినాథ్, బహుపటి వెంకటయ్య, నాగారం బిక్షపతి, నాగారం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నినాదాలు చేశారు

## వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వాన పత్రికలు పంపిణీ

**రాజాపేట జనవరి 4 ప్రభాతవార్త**



రాజాపేట మండలం రఘునాథపురం రాజాపేట గ్రామాలలో ఆదివారం కైలాసపురం ఆలయ అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలను పలువురికి అందజేశారు. యాదగిరిగుట్ట మండలం కాచారం పరిధిలోని కైలాసపురం ఆలయ 29వ, వార్షికోత్సవం అన్నపూర్ణ అన్న సత్రం 30వ, వార్షికోత్సవ కార్యక్రమం ఫిబ్రవరి ఒకటవ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి కైలాసపురం కాచారం దైవ సన్నిధి శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆశీస్సులతో ఈ కార్యక్రమం ఉదయం నుండి ప్రారంభమవుతున్నట్టు చెప్పారు. ఫిబ్రవరి 1వ, తేదీ ఉదయం 8 గంటలకు గణపతి పూజతో ప్రారంభమవుతుందని స్వస్తి పుణ్యాహవాచనం అఖండ దీపారాధన రుత్విక్ వరణం రక్షాబంధనం మండల ఆరాధన రుద్ర నమక చమకములతో పంచామృతాభిషేకం రుద్ర యజ్ఞం మధ్యాహ్నం ఆదిదంపతుల శివపార్వతుల కళ్యాణం శివకళ్యాణం శ్రీ శ్రీ రేణుక జమదగ్ని కళ్యాణం శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నివేదన నీరాజనం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినిమయం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అంజయ్య స్వామి కోరారు. సందర్భంగా రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి రఘునాథపురం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం కు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## రిలే నిరాహార దీక్షలో రాజపేట ఉద్యమకారులు



**రాజపేట జనవరి 4 ప్రభాతవా**

హైదరాబాద్ ఆల్వాల్ ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో రాజపేట తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు మారోజు కుమారస్వామి, ఉపాధ్యక్షులు పెంట సత్యనారాయణ, రంగ నరేష్ గౌడ్, లు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనన్న, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పోతూ జ్యోతి రెడ్డి బత్తుల శంకర్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు జోనుగురిసుధాకర్ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ నాయకులు మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.



## బీర్ల ఐలయ్య ని కలిసి నిధులు మంజూరు కోరిన నాయకులు



**రాజపేట జనవరి 4 ప్రభాతవార్త**

ప్రభుత్వ విప్ ఆలేరు యం.యల్.ఏ. బీర్ల ఐలయ్య ని ఆదివారం నిధులు అభివృద్ధి పనుల కోసం మంజూరి కోరుతూ వినతి పత్రం అందజేశారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేమిలే మహేందర్ గౌడ్, రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్ ఆధ్వర్యంలో గ్రామ ఉప సర్పంచ్ కళకుంట్ల కళ్యాణి రాజు, వార్డు సభ్యులు కళకుంట్ల లక్ష్మీ శేఖర్ , ఉంచేంతల రాధ స్వామి, కటకం ప్రశాంత్, బల్ల హరీష్, గవ్వల శ్రావణి సిద్దు, వడ్లకొండ మధు, ఎర్ర మల్లేశం, దొంకేన శైలజ భాస్కర్, ముఖ్య నాయకులు గవ్వల లక్ష్మీ, తమ్మలి నర్సమ్మ, కళకుంట్ల చిన్న పోషయ్య బల్ల మురళి, సామల భాస్కర్, కళకుంట్ల కిషన్, బీధన శ్రీధర్, గుజ్జుక బాలరాజు, బీధన మల్లేశం, కళకుంట్ల సంపత్, బత్తెం అశోక్, కళకుంట్ల భాస్కర్ కలిసి రఘునాథపురం అభివృద్ధి పనుల గురించి ..డబుల్ రోడ్డు వెంట 1.6 కిలో మిటర్ సైడ్ డ్రెన్ నిర్మాణం దేవాదాయ శాఖ ధ్వరా శివాలయం పుననిర్మాణం, వాటర్ ఫిల్టర్ వివిధ వార్డు లో సీసీ రోడ్లు నిర్మాణం వార్డు లో సైడ్ డ్రెన్ నిర్మాణం రఘునాథపురం నుండి బాలమ్మ గూడెం బిటి రోడ్డు నిర్మణం రఘునాథపురం నుండి గౌరయిపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం డీటీర్ రెండు ట్రాస్పరాలు గ్రామంలో సరిపడా కరెంట్ సిమెంట్ పోల్స్ విధిదీపాలు మంజూరు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ హాస్టల్ ని జూనియర్ కాలేజి మంజూరు వివిధ సంఘలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కై వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ విప్ ఆలెరు యం.యల్.ఏ. బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించి అన్ని విధాలుగా పనులు విడతల వారిగా పూర్తి చేద్దామని హామీ ఇచ్చారు. ఎన్నికలలో హామి ఇచ్చిన ప్రకారం రఘునాథపురం గ్రామనుండి వీరారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు 60 కోట్ల 78 లక్షల తో మంజూరుకి కృషిచేసి టెండర్ ప్రాసెస్ చెపిస్తు రోడ్డు పనులు పూర్తి చేయుటకు సహకరిస్తున్నందుకు రఘునాథపురం గ్రామ ప్రజల తరపున ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు క్వింటాల్ బియ్యం అందజేత

**రాజపేట జనవరి 4 ప్రభాతవా**

ర్తాజపేట మండలం లోని చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన గంగు అండాలు , పల్లెపాటి అండాలు కుటుంబాలనీ గ్రామ శాఖ అధ్యక్షులు శాగ నవీన్ యూత్ అధ్యక్షులు నంగునూరు మనీ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ..ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత .. సహకారంతో వారి కుటుంబాలకి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లూరు గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాల్ నర్సయ్య , ఉప సర్పంచ్ బొంత సుధాకర్. 8వ వార్డు సభ్యులు గంగు రాజి రెడ్డి , 4వ వార్డ్ సభ్యులు సొల్లేటి స్వామి ,5వ వార్డ్ సభ్యులు భీమగాని కవిత బడేరామచంద్రం ,యదేందర్,కోట మల్లేష్, గుజ్జుక ఉపేందర్, , గ్యార రాములు, చాడబంగారి, సట్ట శ్రీ కాంత్ , మీసా కృష్ణ, పల్లెపాటి ప్రవీణ్ , బడే కృష్ణ, ఎర్ర శ్రీకాంత్ , కాకరం తిరుపతి , గంగు జలంధర్ రెడ్డి , గుంటి నవీన్ సి. హెచ్. భరత్.అనిల్, మృతుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి



**ఆలేరు, జనవరి 4, ప్రభాతవార్త:**

యువత ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగడంతో పాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆలేరు మున్సిపల్ కేంద్రంలో యజమానులు సూర్యకిరణ్, ప్రశాంత్, రజినీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఎస్పీఆర్ ట్రేడర్స్ పెయింట్ షాపు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, స్వయం ఉపాధి ద్వారా యువత ఆర్థికంగా బలపడాలని, ఇటువంటి వ్యాపారాలు స్థానిక ఉపాధి అవకాశాలను పెంచుతాయని పేర్కొన్నారు. షాప్ యజమానులు మాట్లాడుతూ, తమ వద్ద అన్ని ప్రముఖ కంపెనీలకు చెందిన నాణ్యమైన పెయింట్లు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని, నూతన ఇళ్ల నిర్మాణం చేపట్టే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, మాజి కౌన్సిలర్ బేతి రాములు, కోహెడ శ్రీనివాస్, గంగాధరి సుదీర్, పంతం కృష్ణ, పెయింటర్స్ పాల్గొన్నారు.

## ఘనం గా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం..



**. ఆలేరు, జనవరి 4, ప్రభాతవార్త :**

ఆలేరు మండలం శారజీపేట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 25వ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒకే తరగతిలో చదువుకున్న మిత్రులు 25 సంవత్సరాల అనంతరం మళ్లీ కలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమ జీవితాలను తీర్చిదిద్దిన గురువులను స్మరించుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అప్పట్లో విద్యాబోధన చేసిన గురువులు మల్లారెడ్డి, రాములు రాజు, గుర్తు చేసుకున్నారు. గురువులు మార్గదర్శకత్వం క్రమశిక్షణ వల్లే తాము స్థాయికి చేరుకున్నామని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలు పాత జ్ఞాపకాలను నెమ్మర వేసుకుంటూ స్నేహ బంధాలను మరింత బలపరుచుతాయని పాల్గొన్న వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో చిలుకు స్వామి, శ్రీధర్, మహేందర్, చిలుకు నాగరాజు, నరసింహస్వామి, దూడల వెంకటేష్, భువనేశ్వరి, కిరణ్ల సేవలను తదితరులు పాల్గొన్నారు.

## మోతిలాల్ మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**తుర్కపల్లి, జనవరి 3 ప్రభాతవార్త**

పెద్దతండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డాక్టర్ భూక్యా మోతిలాల్ నాయక్ మరణించడంతో ఆయన పార్థివ దేహానికి  రాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రామిరెడ్డి, నాయకులు భాస్కర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు హరినాయక్ ,సోమ్లా నాయక్ ,బిచ్చు నాయక్ ,చంద్యా నాయక్, రాములు నాయక్ పాల్గొన్నారు

# ఐలమ్మ విగ్రహ ఏర్పాటును అడ్డుకుంటున్నారు

**తిరుమలగిరి జనవరి 4 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలోని రజకులకు కేటాయించిన భూమిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోబిగాడు మంజూరు చేసినప్పటికీ సకాలంలో పనులు పూర్తి చేయక మధ్యలో ఆగిపోవడంతో కొంతమంది ఆ భూమి మీద కన్ను వేసి ఆ భూమిని కాజేయడానికి ప్రయత్నం చేస్తున్న క్రమంలో స్థానిక రజకులు జిల్లా అధికారులకు స్థానిక ఎమ్మార్వో కు తెలియజేయడంతో సర్వే చేయించి మున్సిపాలిటీకి అప్పజెప్పి ఈ స్థలంలో రజకులకు సంబంధించిన భూమి అని సర్వే అధికారులు రిపోర్ట్ ఇచ్చినారు అదే భూమిలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయడానికి పనులు నిర్వహిస్తుండగా కొంతమంది కావాలని నిర్మాణం జరుగుతున్న పనులకు ఆటంకం చేస్తున్నారని రజక సంఘ నాయకులు వాపోతున్నారు. ఈ స్థలంలో గతంలో ఇక్కధోబీఘాట్ నిర్మించామని దానివద్ద వద్ద చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటును కొందరు అడ్డుకుంటున్నారని రజక సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో తరతరాలుగా కులవృత్తి చేసుకుంటున్నామని, ఇప్పుడు అది పట్టా భూమి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని సంఘం అధ్యక్షుడు సోమన్న ఆరోపించారు. అధికారులు



స్పందించి విగ్రహ ఏర్పాటుకు సహకరించి, తమకు న్యాయం చేయాలని రజకులు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అధిక సంఘం నాయకులు నలుగురి రమేష్ పారుపల్లి మల్లయ్య భిక్షం నాయకులు కొత్తగట్టు మల్లయ్య కందుకూరి ప్రవీణ్ గిరకత్తుల రాము గౌడ్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## మొండి చింత తండాలో సీసీ రోడ్లు ప్రారంభం

**తిరుమలగిరి జనవరి 4 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండలంలోని మొండి చింత తండా గ్రామ పంచాయతీ లో ఆ గ్రామ సర్పంచ్ శ్రీలత బాలాజీ నాయక్ ను ఏకగ్రీవం గా ఎన్నుకున్న సందర్భంగా లావుడ్య శ్రీలత బాలాజీ నాయక్ ఇచ్చిన విరాళం డబ్బులతో ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జి నుండి ఇస్లావత్ తండ వరకు సిసి రోడ్లను తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఆయన గ్రామాలలో అభివృద్ధికి ఎన్నో విధాలుగా ఉంటుందని ఆయన అన్నారు ఇలాంటి పండింగును నాయకులు తావు ఇవ్వకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్ మొలిచింది తండ సర్పంచ్ లావుడియా శ్రీలత బాలాజీ నాయక్ మాజీ సర్పంచ్ లావుడ్య మోహన్ బాబు, జలాలపురం బెట్టెం రాజు, వార్డు మెంబర్ కండ్య, రఘు, వెంకన్న, మహేష్ బాబు, బుచ్చ,వినోద, సజ్జన్, కిషన్, గోపి, రంగమ్మ, భీముడు లౌడియా మహేష్ వేముల శ్రీనివాస్, రాఘవులు, తదితరులు పాల్గొనారు, విరాళం డబ్బులతో సీసీ రోడ్ వేయడం వలన తాండవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఇది చాలా ఆదర్శవంతమైన పని అని తండావాసులు పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# వెనుజువేలా దేశం పై అమెరికా సామ్రాజ్యవాదుల దురహంకార దాడులను ఖండించండి

కొత్తపల్లి శివకుమార్, సి.పి.ఐ. (ఎంఎల్ )మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి



**తిరుమలగిరి డిసెంబర్ 4 ప్రభాతవార్త.**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దురాహంకార వైఖరితో, సాటి దేశమైన వెనుజువేలా దేశంపై అర్ధరాత్రి బాంబుల వర్షం కురిపిస్తూ దురాక్రమణ కు పాల్పడటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. తిరుమలగిరి ఎక్స్ రోడ్ లోని జ్యోతిబాపూలే విగ్రహం దగ్గర, వెనజివాల దేశంపై అమెరికా దురాక్రమణ దాడిని ఖండిస్తూ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసినారు. వెనుజువేల దేశం తమ దేశంలోకి మత్తు పదార్థాల ను రవాణా చేస్తుందని నెపం మోపి, ఆ దేశం పై దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా పట్టుకొని యుద్ధనౌకలో న్యూయార్క్ పట్టణానికి తరలించడాన్ని హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. వాస్తవానికి వెనిజులా దేశంలో ఉన్న సహజ ఖనిజ సంపదలైన బంగారం చమురు నిల్వలను దోచుకొనుటకు ట్రంపు పన్నిన పెద్ద కుట్ర ఇది అని ఆయన ఆరోపించారు. దాడి అనంతరం ట్రంపు స్పందిస్తూ, ఇంతటితో యుద్ధం ముగియలేదు, మా చెప్పు చేతుల్లో ఉండే పాలక వర్గాన్ని అక్కడ నియమిస్తామని ప్రకటించడం ఆయన దురాక్రమణ అహంకారానికి నిదర్శనం అన్నారు. శాంతి బహుమతులు కావాలని కోరుకునే ట్రంప్ యుద్ధ చర్యలు చేపట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇలాంటి దురాక్రమణ దాడులను, యుద్ధాలను ప్రపంచ ప్రజలు ఖండించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మన్న, నాయకులు ఈదుల యాదగిరి, ఎండి జానీ బేగం, కందుకూరు రవి, పత్తేపురం వెంకన్న, ఈదుల రవి, ఈదుల ఉపేందర్ వడ్డే పున్నం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు

**నూతనకల్.. జనవరి 04 ప్రభాత వార్త.**



.నూతనకల్ గ్రామ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఆదివారం గ్రామంలోని ప్రధాన వీధులలో తన సొంత ఖర్చుల నుండి నూతన వీధిలైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావడంతోపాటు గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పుల వీరస్వామి యాదవ్, సురేందర్ బండి అనిల్, కారోబార్ శంబయ్య, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాలతో సంపూర్ణ ఆరోగ్యం

**సూర్యాపేట, జనవరి 04, ప్రభాతవార్త:**

క్రీడాలతో సంపూర్ణ ఆరోగ్యమని పట్టణ సీఐ వెంకటయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం 19వ వార్డు అంబేద్కర్ నగర్ గ్రౌడ్లో తగ్స్ ఆఫ్ బిఎస్ఎన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల టీం లకు శుబాకాంక్షలు తేలియజేశారు. యువకులతో పట్టణ సీఐ వెంకటయ్య క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. రెండు నెలల్లో కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ వస్తుందన్నారు. యువత చెడు అలవాట్లకు బారిన పడకుండా క్రీడలు ఆడడంతో శారీరకంగా మానసికంగా ధృడపడి కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందాలని తెలిపారు. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయినవారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ఈ టోర్నమెంట్‌లో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరిగాల ఉపేందర్ గౌడ్ ఆర్థిక సాకారంతో మొదటి బహుమతి 20,000, రెండవ బహుమతి 15,000, మూడవ బహుమతి



10,000 రూపాయల నగదు బహుమతులను ప్రకటించారు. ఈ టోర్నమెంట్ 04వ తేదీ నుండి13వ తేదీ వరకుజరగనుంది. బహుమతులుచివరిరోజున, అందించబడతాయి. ఈ కార్యక్రమంలో మాడుగుల నవీన్, అంగిడి ఉపేందర్, ఎర్ర మాధవరెడ్డి, పుల్లయ్య, థక్స్ ఆఫ్ బి ఎస్ ఎన్ యూత్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు రవితేజ, నవీన్, శాంతి వర్ధన్, ఖదీర్, భార్గవ్, మనీ, రాహుల్, రాజు, రాజేష్, దీక్షి త్, భారత్, నితిన్, అరుణ్, శరత్, రణధీర్, తదితరులు, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు పై అవగాహన.

తిరుమలగిరి జనవరి 4 ప్రభాతవార్త సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశానుసారం, రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా, వాహనదారులు హెల్మెట్ ధరించే విధంగా కఠిన నిబంధనలు వస్తున్నాయి, మండల పరిధిలోని పెట్రోల్ బంకు ఉన్నటువంటి యజమానులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. వాహనదారులు హెల్మెట్ ధరించినట్లయితేనే పెట్రోల్ పోసే విధంగా మరియు ప్లాస్టిక్ బాటిల్ లో పెట్రోల్ పోయకుండా ఉండాలని ఆయన తెలిపారు. మండల పరిధిలో వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి రోడ్లపైకి రావాలని, హెల్మెట్ లేకుండా రోడ్డుపైకి వచ్చి వాహనాలు నడిపినట్లు అయితే వారి పైన కఠినమైన చర్యలు ఉంటాయన ఆయన తెలిపారు. రోడ్డుపై వచ్చే ప్రతి వాహనదారుడు లైసెన్సు తోపాటు హెల్మెట్ కంపల్సరీ లేనట్లయితే కఠిన చర్యలు తప్పవారి ఆయన చెప్పారు.



## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

**జాజిరెడ్డిగూడెం జనవరి 04 (ప్రభాత వార్త)**

అర్వపల్లి గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పండితుల నుంచి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, భక్తులు గోపుర నిర్మాణం అంశాన్ని ప్రస్తావించగా, దీనిపై సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. గతంలో ఆలయంలో గరుడ స్తంభాన్ని స్వంత ఖర్చుతో ప్రతిష్టించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గుండగాని సోమేశ్ గౌడ్, జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్య, యువజన నాయకులు పులిచర్ల ప్రభు యాదవ్ స్నేహతో పాటు అర్వపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కట్టెల మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు తూటిపెల్లి మల్లేష్, పెద్దయ్య, రాజలింగం, వెంకన్న, యువజన నాయకులు రవీందర్ నాయక్, వై. శ్రీకాంత్, నరేష్, సందీప్, పురుషోత్తం, మండల సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరిశుభ్రతే గ్రామ ప్రగతికి పునాది

**బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త :**

పరిశుభ్రతే గ్రామ ప్రగతికి పునాదిగా నిలుస్తుందని రహీంఖాన్ గూడెం గ్రామ సర్పంచ్ నవ్య శృతి అరవింద్ అన్నారు. పరిశుభ్రత వారోత్సవాల సందర్భంగా ఆదివారం మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి శ్రమదాన కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి దారి చూపుతాయని, ప్రజలు నిత్యం పరిశుభ్రతను అలవాటుగా మార్చుకోవాలని కోరారు. శ్రమదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఏకతాటిపై నిలిచి వీధులు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు అందరూ



కలిసి పనిచేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంచాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ మంచాల రవికుమార్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ వ్యతిరేక చర్యలు.. బీఆర్ఎస్ నుంచి ఇద్దరి సస్పెన్షన్

**జాజిరెడ్డిగూడెం జనవరి 04 (ప్రభాత వార్త):**

మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం అర్వపల్లి గ్రామానికి చెందిన వెంకన్న, బైరబోయిన సంతోష్‌లు బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించినందున పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు నాయకులు తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్ గౌడ్, జిల్లా నాయకులు మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మొరిశెట్టి ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెల మల్లయ్య ముదిరాజ్, బొడ్డు రామలింగయ్య యాదవ్, పి. యుగంధర్, మన్నే సింహాద్రి, రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**సూర్యాపేట టౌన్, జనవరి 04, ప్రభాతవార్త**

:జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఆదివారం మూడవ మోడ్రన్ కబడ్డీ నేషనల్ బాలుర ట్రైనింగ్ క్యాంప్ ప్రారంభమైంది. ఈ నెల 4 నుండి 10వ తేదీ వరకు ఈ క్యాంపును నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామసాని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కుంభం రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. అత్యంత ప్రజాదారణ పొందిన గ్రామీణ క్రీడ కబడ్డీకి కొత్త వెర్షన్ మోడ్రన్ కబడ్డీ అన్నారు. మోడ్రన్ కబడ్డీ వేగంగా, మరింత ఉత్కంఠభరితంగా సాగుతుందన్నారు. అమర్, గామిని, సంజీవని అనే ఫార్మాట్ లలో మోడ్రన్ కబడ్డీని నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ రాజారావు,



మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి తాడెం రవి కుమార్, మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ చైర్మన్ పి. అమరేందర్ రెడ్డి, మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ పటేల్ నరసింహారెడ్డి, కెఎస్ఎన్ రాజు, జిల్లా అధ్యక్షులు రామసాని రమేష్ నాయుడు, రిటైర్డ్ పిడి వీరయ్య, రామసాని శ్రీనివాస్ నాయుడు, పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు సేవాభావంతో రాణించాలి

**హన్మకొండ బ్యూరో. జనవరి 4(ప్రభాతవార్త)**

కక్షలు కార్పణ్యాలకు తావివ్వకుండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన పద్మశాలి ప్రజా ప్రతినిధులు సేవాభావంతో పనిచేసి రాణించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పిలుపు నిచ్చారు. పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్, పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్, పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ సంయుక్తంగా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను 'విక్టరీస్ ఫెలిసిటేషన్' నిర్వహించారు. హంటర్ రోడ్ లోని వేద బంక్వేట్ హాల్ జరిగిన ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు శ్రీ వన్నాల శ్రీరాములు లు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ సాంబారి సమ్మారావు, అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గుండు ప్రభాకర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి నరేంద్ర కుమార్ లు పాల్గొన్నారు పద్మశాలి గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులకు పద్మశాలి ఉద్యోగుల సంఘం అండ దండలు అందిస్తామని, అందరు సక్రమ మార్గంలో పనిచేయాలని పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈద్ వెంకటేశ్వర్లు కోరారు. పద్మశాలీలు రాజకీయాల్లో కనువిప్పు తెచ్చుకోవాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ వన్నాల నరేందర్ కోరారు. సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, మెండు రవిందర్, వల్లాల వెంకట రమణ, పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్, పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంత్రి సతీష్ కుమార్, రామా రవిందర్, పోస్టల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొద్దుల వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు చెరుకు వేణుప్రసాద్, బండారి ప్రమోద్ కుమార్, దాసరి ధనుంజయ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ కోశాధికారి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత స్వాగతోపన్యాసం చేశారు.

# జింకురాం తండాలో చీరల పంపిణీ చేసిన సర్పంచ్

**రాయపర్తి (ప్రభాతవార్త)**

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు. ఇందిరమ్మ చీరలనూ గ్రామస్తులకు పంపిణీ చేసినా జింకురాం ్నతడా సర్పంచ్ సునీత శ్రీనివాస్ గారు ఈరోజు రాయపర్తి మండలం, జింకురాం తండా గ్రామంలోని డ్వాక్రా గ్రూపుల మహిళలకు, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి చీరలనూ పంపిణీ చేసిన. జింకురాం తండా సర్పంచ్ గూగులోతు సునీత శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో.. ఉప సర్పంచ్ భూక్య సర్వన్ మరియు వార్డు మెంబర్లు గుగులోతు శ్రీను గూగులోతు మైబు, లకావత్ సురేష్, భూక్య జ్యోతి మాలోతు సునీత స్థానిక మహిళలు పాల్గొన్నారు

## కుమారస్వామి మృతి పట్ల సంతాపం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 04 నార్కెట్పల్లి**

పట్టణ కేంద్రానికి చెందిన ఆందోజు కుమారస్వామి అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ పలు పార్టీల నాయకులు ఆయన మృతదేహానికి నివాళుల ర్పించారు. బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు నడింపల్లి నరేష్ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుమారస్వామి



మృతదేహారికి పూలమాలవేసి నివాళులర్పించారు దుఃఖ సమయంలో వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు. కుమారస్వామి మృతి పట్ల సంతాపం తెలుపుతూ భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఒకటో వార్డు సభ్యులు వడ్డగోని రామలింగంతో కలిసి ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు. .




## జిల్లాకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతి

**భువనగిరి రూరల్ జనవరి 4 ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లాలోని బసవపురం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని జిల్లా పరిధిలోని శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, మందుల సామెల్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న అర్వపల్లి సర్పంచ్ విద్యాసాగర్

**జాజిరెడ్డిగూడెం, జనవరి 04 (ప్రభాతవార్త):**



అర్వపల్లి గ్రామపంచాయతీలో నెలకొన్న తాగునీటి సమస్యను తొలగించేందుకు రెండో వార్డులో నోముల వెంకన్న బోరును లీజుకు తీసుకుని అందులో కొత్త మోటార్‌ను ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ చిల్లంచెర్ల విద్యాసాగర్ తెలిపారు. గ్రామ ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాసు, వార్డు సభ్యులు నోముల కార్తీక్, సాయిని, కలమ్మ, వీరాస్వామి, లింగంపల్లి సైదులు, మామిడి మల్లేష్, సంపత్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బెంగుళూర్ బేకరీ కి రూ 5000 ఫ్రెనాల్టీ

**.సూర్యాపేట, జనవరి 04, ప్రభాతవార్త:**

పట్టణం లోని పాత బస్టాండ్ ఎదురుగా గల బెంగళూర్ బేకరీ యాజమాన్యం వారు షాపు లో అపరిశుభ్రత మరియు డేట్ ఎక్స్ పెయిర్ అయిన చాక్ లెట్స్ అమ్మడం వల్ల వొచ్చిన పిర్యాదు మున్సిపల్ కమీషనర్ సిఎచ్. హన్మంత రెడ్డి ఆదేశంల మేరకు మున్సిపల్ సిబ్బంది షాప్ ను పరిశీలన జరిపి రూ 5000/ పెనాల్టీ వేయడం జరిగింది అని మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యేనేపల్లి యాదగిరి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కు కృషి

మోటకొండూర్, జనవరి 04 ప్రభాతవార్త

గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని ఎస్ ఐ దేశెట్టి అశోక్ అన్నారు. మండ్నల లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు చామల ఫౌండేషన్ ఆధ్వర్యం లో చామల భానుచందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డి లు సీసీ కెమెరాలకు 60 వేల రూపాయల చెక్ ఆదివారం స్థానిక ఎస్ఐ అశోక్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగువ దతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివా రణకు రోడ్డు ప్రమాదా ల్లో వాహనాలను గుర్తిం చేందుకు సీసీ కెమెరా లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్ట



వచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా చామల బ్రదర్స్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ముందు ముందు అనే క కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపా రు. అనంతరం చామల భానుచందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డి లను ఎస్సై శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూమండ్ల శ్రీనివాస్, సామ రాజేందర్ రెడ్డి, విజయ్ రెడ్డి, చామల సురేష్ రెడ్డి, బాల్ల రామకృష్ణ, బుగ్గ కొమురయ్య, మధు, కర్రె ప్రవీణ్ జై, గోగికార్ సంపత్, మహేష్, ప్రదీప్, మల్లేష్, జుబీర్, శివ, నూతనంగా గెలుపొందిన వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి

నడిగూడెం, జనవరి 4, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన నడిగూడెం నుండి రామచంద్రాపురం వరకు బిటి రోడ్డు నిర్మించినందున రహదారుల పక్కన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె. జలీల్ కోరారు. మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు అవసరం అన్నారు. రహదారిని విస్తరించి నిర్మించినప్పటికీ అధికారులు హెచ్చరిక బోర్డుల ఏర్పాటులో జాప్యం చేస్తున్నారన్నారు. రద్దీ పెరిగిన నేపథ్యంలో అధికారులు స్పందించాలన్నారు. రోడ్డు నిర్మాణంతో నడిగూడెం మీదుగా నాయకన్ గూడెం, కూసుమంచి, ఖమ్మం తదితర పట్టణాలకు పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తున్నాయని తెలిపారు. ఎక్కడ మూలమలుపులు ఉన్నాయి వాహన చోదకులకు తెలవాలంటే అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా గ్రామాల వివరాలకు సంబంధించి బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. రహదారులపై గ్రామాల వివరాలు పేర్కొంటూ ఎన్ని కిలోమీటర్లు దూరం ఉంది తదితర అంశాలను బోర్డులపై రాసి ఏర్పాటు చేయాలని కోరారు.

# మండలంలో అదుపుతప్పుతున్న శాంతిభద్రతలు...

**.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఖాకీలకే రక్షణలేని వైనం**
**వరుస దాడులతో భయభ్రాంతులకు గురవుతున్న ఖాకీలు**
**నామ మాత్రంగా కేసు నమోదు,స్టేషన్ బెయిల్‌తో వదిలేస్తున్న తీరు**

చింతపల్లి,జనవరి4,ప్రభాతవార్త :

నల్లగొండజిల్లా చింతపల్లి మండలంలో రోజురోజుకు శాంతిభద్రతలు అదుపుతప్పుతు న్నాయి. ప్రజలకు రక్షణ కల్పించాల్సి న పోలీసు లకే రక్షణ లేని దుస్థితి నెలకొని,ఖాకీల నిరక్ష్యం, బలహీనతలు నిట్టనిలువునా బట్టబయలవు తున్నాయి.నెల రోజుల్లోనే మూడు సార్లు పోలీసులపై వరుస దాడులు జరిగినా, నిందితులను స్టేషన్ బెయిల్‌తో వదిలేస్తున్న వైనం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.ఇది పోలీసు వ్యవస్థలోని అసమర్థతకు సంకేతమా..? ,లేక రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపోయిన ఫలితమా..?, పోలీస్ ఉన్నతాధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు? ఈ ప్రశ్నలు సమాజంలో తీవ్ర చర్చను రేపుతున్నాయి.గత నెల 10వ తారీఖున మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు పోలీసుల ను నానా భూతులు తిట్టి,దాడి చేశారు.సదరు కానిస్టేబుల్స్ తమ స్టేషన్లో ఫిర్యాదు చేసినా,స్థానిక అధికారులు కాలయాపన చేసి,జిల్లా అధికారుల జోక్యంతో 22న ఆలస్యంగా కేసు నమోదు చేసి,నిందితులకు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేశారు. ఇది బాధిత పోలీసులలో అసంతృప్తిని పెంచింది.మాకే ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయడానికి రెండు వారాలు పట్టింది,ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని సదరు పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత నెల 23న మాల్ గోడకొండ్ల సర్పంచ్ ప్రమాణ స్వీకార ర్యాలీలో కాంగ్రెస్,బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.ఈ సమయంలో ఇద్దరు కానిస్టేబుల్స్‌పై దాడి జరిగింది.ఫిర్యాదు చేసినా, రాజకీయ ప్రభావంతో కౌంటర్ కంప్లైంట్ దాఖలు చేసి,నలుగురిని చేర్చి కేసు నమోదు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇది పోలీసు వ్యవస్థలో రాజకీయ జోక్యానికి స్పష్టమైన ఉదాహ రణగా నిలుస్తుంది.స్థానిక పోలీస్ అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడికి లొంగి,చట్టాన్ని వక్రీకరిస్తున్న తీరు తీవ్రమైన ఆందోళన కలిగిస్తోందని పోలీసులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జనవరి 3న దేవరకొండకు చెందిన కొందరు వ్యక్తులు చింతపల్లిలో ఒక వెంచర్‌లో మద్యం సేవిస్తూ,మత్తులో పోలీసులపై దాడి చేశారు.ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేసిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం ఖాకీల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని,ఇక్కడ డ్యూటీ చేయాలంటేనే భయమేస్తోందని,ప్రజలకు రక్షణ ఇవ్వాల్సి న మాకే రక్షణ లేదని పోలీసులు వాపోతు న్నారు. తాము చేస్తున్న పోలీస్




స్టేషన్‌లోనే తమ సహోద్యోగులు ఫిర్యాదు చేసుకునే దుస్థితి రావడం శాంతిభద్రతల వైఫల్యాన్ని సూచిస్తోందని,ఈ వరుస ఘటనలు పోలీసు వ్యవస్థలోని లోపాలను బయటపెడుతు న్నాయని,ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు నామమాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోందని స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి.రాజకీయ ఒత్తిళ్లు,అసమర్థ అధికారుల వ్యవహారశైలితో మండలంలో అరాచకాన్ని పెంచుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని పరిణామాలు ఎదురైతే ఎవరు బాధ్యులని నిలదీస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఎస్పీ,డీజీపీ తక్షణమే స్పందించి,చింతపల్లి మండలంలో జరుగుతున్న పరిణామాలపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే చింతపల్లి మండలం అరాచక రాజ్యంగా మారే ప్రమాదం ఉందని బాధితులు,ప్రజలు భావిస్తున్నారు.ప్రజాస్వామ్యంలో పోలీసుల నిరక్ష్యం అనేది సమాజానికి తీరని నష్టం కలిగిస్తుందని,ఇప్పుడైనా మారాలని లేకుంటే ప్రజల విశ్వాసం పూర్తిగా కోల్పోతారని హెచ్చరిస్తున్నారు.

# ఉద్యమకారుల త్యాగాలను మరువలేం.



కోదాడ, జనవరి 4,ప్రభాతవార్త:

మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమకారుడు దివంగత ఎం.డి. మహమూద్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం పరామర్శించారు. పట్టణంలోని మహమూద్ నివాసానికి వెళ్లిన ఆమె, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 2021లో మహమూద్ మరణించిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ సమయంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మహమూద్ భార్య షహీనాజ్, కుమారుడు మజహర్‌లతో మాట్లాడి, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

# పాలవరం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా



అనంతగిరి జనవరి 04 ప్రభాత వార్త:

పాలవరాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ తెలిపారు.ఆదివారం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం రేషన్ దుకాణం దూరభారం కావడంతో ఇబ్బందులు పడుతున్న స్థానికుల సమస్యలను పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆదివారం సబ్ రేషన్ దుకాణం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రంగయ్యగూడెం ప్రజల ఎన్నో ఏండ్ల కల తన ద్వారా పరిష్కారంతో సంతోషంగా ఉందన్నారు.గ్రామంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తామని చెప్పారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని,ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు బుర్ర పుల్లారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామ్ కోటయ్య,ఉపసర్పంచ్ అంజయ్య, పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా విభజన కంటే ముందు
# దేవరకొండకు జిల్లా హోదా ఇవ్వాలి

కొండమల్లేపల్లి,జనవరి4,ప్రభాతవార్త :

రంగారెడ్డి జిల్లా విభజన కంటే ముందు దేవరకొండకు జిల్లా హోదా ఇవ్వాలని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబూరాం నాయక్ అన్నారు.రంగారెడ్డి జిల్లాను విభజించి రెండుగా చేయాలంటూ ప్రభుత్వం ఆలోచిస్తున్న నేపథ్యంలో,ముందుగా మారుమూల గిరిజన ప్రాంతమైన దేవరకొండను జిల్లాగా ప్రకటించాలని బాబూరాం నాయక్ డిమాండ్ చేశారు.ఇప్పటికే అభివృద్ధి చెందిన జిల్లాలను విభజించడంకన్నా,తీవ్ర వెనుకబాటుతనంతో ఉన్న దేవరకొండకు జిల్లా హోదా ఇవ్వడం సామాజిక న్యాయానికి నిదర్శనమవుతుందని ఆయన అన్నారు.శనివారం దేవరకొండలో నిర్వహించిన పత్రికా సమావేశంలో బాబూరాం నాయక్ మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతం చారిత్రకంగా,భౌగోళికంగా,సాంస్కృతికంగా అత్యంత ప్రాధాన్యం కలిగినదైనా,ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు ఇప్పటికీ ఈ ప్రాంతానికి పూర్తిగా చేరలేదని విమర్శించారు. పద్మరాజుల పాలనలో దేవరకొండ ఖిల్లా పరిపాలనా,సైనిక కేంద్రంగా ఉన్నదని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిహ్నంలో ఉన్న పూర్ణకుంభం కూడా దేవరకొండ ఖిల్లా నుంచే తీసుకెళ్లబడిందని చారిత్రక వాస్తవాలను గుర్తు చేశారు. దేవరకొండ,పరిసర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ఆయన ప్రస్తావిస్తూ ఉన్నత విద్యాసంస్థల లేమి,ప్రభుత్వ వైద్య సదుపాయాల బలహీనత, ఆడపిల్లల విద్య, భద్రత సమస్యలు,గిరిజన గ్రామాల్లో త్రాగునీరు,రవాణా, ఉపాధి,నివాస వసతుల కొరత తీవ్రంగా ఉన్నాయని తెలిపారు.

జిల్లా స్థాయి కార్యాలయాలు లేకపోవడంవల్ల ప్రజలు చిన్న పనులకైనా దూర పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు.ప్రస్తుతం దేవరకొండ నుంచి జిల్లా కేంద్రం నల్లగొండకు వెళ్లాలంటే సుమారు 160 కిలోమీటర్లు,డిండి మండలం ప్రజలు సుమారు 130 కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి ఉందని బాబూరాం



నాయక్ వివరించారు.ఈ విస్తారమైన దూరాల మధ్య ప్రజలకు సహాయపడే ఉప పరిపాలనా కేంద్రాలు లేకపోవడం వల్ల సమయం,డబ్బు రెండూ వృథా అవుతున్నాయని చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఇప్పటికే హైదరాబాద్ సమీపంలో ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, అలాంటి జిల్లాను విభజించే ముందు,వెనుకబడిన దేవరకొండను జిల్లాగా ప్రకటించడంద్వారా సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయానికి పెద్ద అడుగు వేయాలి" అని ఆయన కోరారు.తమ డిమాండ్‌ను న్యాయబద్ధంగా, రాజ్యాంగపరంగా సాధించు కుంటామని,త్వరలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పెద్దలు,జాతీయ రాజకీయ పార్టీలకు అధికారిక ప్రతినిధి పత్రం సమర్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు దేవరకొండ జిల్లా సాధన ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# లక్ష్మీపురం సర్పంచ్ పుస్తకాలు వితరణ

తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త

కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదినం సందర్భంగా లక్ష్మీపురం సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ, ఉప సర్పంచ్ బండి బాల శౌరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను సన్మానించి, పిల్లలకు కావాల్సిన నోట్ పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు.

# కొత్త వైన్ షాపులకు కలిసొచ్చిన వచ్చిన ఎన్నికలు

**కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు**
**ఒక్క డిసెంబర్ నెలలోనే ఉమ్మడి జిల్లాలో సుమారు రూ.600 కోట్ల మద్యం విక్రయాలు**

**యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

ఉమ్మడి జిల్లాలో ఇటీవల నిర్వహించిన ఎన్నికలు కొత్తగా ప్రారంభమైన వైన్ షాపులకు అక్షరాలా బంగారు పంటను పండించాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు రికార్డు స్థాయిని తాకాయి. ఎక్సైజ్ శాఖ వర్గాల అంచనాల ప్రకారం ఒక్క డిసెంబర్ నెలలోనే ఉమ్మడి జిల్లాలో సుమారు రూ.600 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగినట్లు సమాచారం.ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచే మద్యం డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. రాజకీయ పార్టీలు, ప్రచార బృందాలు, కార్యకర్తల రాకపోకలతో వైన్ షాపులు, బెల్ట్ షాపులు కిటకిటలాడాయి. ముఖ్యంగా ఇటీవల మంజూరైన కొత్త వైన్ షాపులు ఈ పరిస్థితిని పూర్తిగా తమకు అనుకూలంగా మలచుకున్నాయి.సాధారణ రోజులతో పోలిస్తే ఎన్నికల సమయంలో మద్యం అమ్మకాలు రెండు నుంచి మూడు రెట్లు పెరిగినట్లు వ్యాపార వర్గాలు అంగీకరిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రోజుకు రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు టర్నోవర్ నమోదైనట్లు సమాచారం. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ మద్యం ఏరులై పారింది. రాత్రి వేళల్లో కూడా అమ్మకాలు జోరుగా కొనసాగినట్లు స్థానికులు చెబుతున్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ తనిఖీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఎక్సైజ్ అధికారులు ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున మద్యం పంపిణీ ఎలా సాగిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొన్నిచోట్ల పట్టుబడ్డ మద్యం పరిమాణం మొత్తం అమ్మకాలతో పోలిస్తే తక్కువగానే ఉందని విమర్శలు ఉన్నాయి.మద్యం అధిక వినియోగంతో సామాజిక సమస్యలు కూడా పెరిగాయి. రోడ్డు ప్రమాదాలు, కుటుంబ కలహాలు, గొడవల సంఖ్య ఎన్నికల కాలంలో ఎక్కువైనట్లు పోలీసు రికార్డులు సూచిస్తున్నాయి. యువత మద్యం బారిన పడుతోందని, ఎన్నికల పేరుతో మద్యం సంస్కృతి మరింత బలపడుతోందని సామాజికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం వచ్చినప్పటికీ, ప్రజాస్వామ్య ప్రక్రియలో మద్యం ప్రభావం పెరగడం ప్రమాదకరమని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికలు ప్రజల అభిప్రాయాన్ని ప్రతిబింబించాల్సిన సమయంలో డబ్బు, మద్యం కీలక పాత్ర పోషించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.మొత్తంగా ఎన్నికలు కొత్త వైన్ షాపులకు, మద్యం వ్యాపారులకు కోట్ల లాభాలను తెచ్చిపెట్టగా, సామాన్య ప్రజలకు మాత్రం సమస్యల్ని మిగిల్చాయన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో అయినా ఎన్నికల సమయంలో మద్యం నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఉమ్మడి జిల్లా పరిధిలో ని యాదాద్రి భువనగిరి సూర్యాపేట నల్గొండ జిల్లా పరిధిలో సుమారుగా 327 వైన్ షాపుల నిర్వహణ కింద సుమారుగా ఒక్క డిసెంబర్ నెలలోనే 589 కోట్ల రూపాయల మద్యం విక్రయాలు జరిగినట్లు తెలుస్తుంది అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 137 కోట్లు ,నల్గొండ, సూర్యాపేట జిల్లాలో 452 కోట్ల రూపాయల విలువ చేసే మద్యం అమ్మకాలు జరిగినట్లు తెలుస్తుంది.

## మున్సిపాలిటీ ముసాయిదా జాబితాకు 106 అభ్యంతరాలు




**మిర్యాలగూడ,జనవరి 4 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీ అధికారులు విడుదల చేసిన ముసాయిదా జాబితాలో 106 అభ్యంతరాలు వచ్చినట్లు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. అధికారులు ప్రకటించిన ముసాయిదా జాబితాలో ఒకే వార్డులో నివాసం ఉన్న వారి పేర్లు ఇతర వార్డుల జాబితాలో ఉండగా ఆయా వార్డులకు చెందిన వారి పేర్లు సమీపంలోని వార్డులలో చేర్చి చూపినట్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పలువురు దరఖాస్తులు చేశారు. ఏలాంటి నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో పాటు వార్డుల సరిహద్దులను ఏకంగా మార్చేసి ముసాయిదా జాబితాను విడుదల చేశారని వివిధ పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. అభ్యంతరాలను స్వీకరించే గడువు ఈనెల 4 (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు ముగిసింది. మొత్తం పట్టణంలో 48 వార్డులకు 93,020 ఓటర్లు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు ముసాయిదా జాబితాలో ప్రకటించారు. 45,128 మంది పురుషులు, 47,878 మంది మహిళలు,14 మంది ఇతరులు ఉన్నట్లు ముసాయిదా జాబితాలో ప్రకటించిన విషయం విధితమే. అభ్యంతరాల దరఖాస్తుల విషయంపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, పరిష్కరిస్తామన్నారు.

## ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ గెలిపే లక్ష్యంగా ముందుకు సాగాలి

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**మోతె.. జనవరి 4 ప్రభాత వార్త.**

.ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష ్యంగా ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ లోని శ్రీరామ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ తరపున నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి సాధారణంగా ఆధిక్యం ఉంటుందని, అయినప్పటికీ మోతే మండలంలో ప్రజలు బీఆర్ఎస్‌పై విశ్వాసం చాటారని అన్నారు. మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఈ ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో అమలైన రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను నిలిపివేశారని ఆరోపించారు.సర్పంచ్ పదవి గ్రామాభివృద్ధికి కీలకమని, నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అంకితభావంతో పనిచేసి గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సర్పంచ్‌లకు నేరుగా వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కరవైందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసుధన్ రెడ్డి,జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు , మిక్కిలినేని సతీష్ బాబు,నూకల యుగంధర్ రెడ్డి, దేవుల,జానీ పాషా,మండల నాయకులు, ఆయా గ్రామల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితాలో తప్పులకు తావుండొద్దు

**నాగార్జునసాగర్ ప్రభాతవా జనవరి 4**

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను అత్యంత పారదర్శకగా,నిబంధనల ప్రకారం చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి వై అశోక్ రెడ్డి,అధికారులను ఆదేశించారు,ఆదివారం ఆయన నందికొండ మున్సిపాలిటీని సందర్శించి,ఓటర్ల జాబితా డ్రాఫ్ట్,ఓటర్ జాబితా,తయారీపై సమీక్ష నిర్వహించారు,నాగార్జునసాగర్ నందికొండ మునిసిపాలిటీ నందు కమిషనర్ వేణు, ఆరుగురు వార్డు ఆఫీసర్లు,కార్యాలయ సిబ్బందితో మున్సిపల్ ఎలక్షన్స్ 2026 డ్రాఫ్ట్ ఫైనల్ ఎలక్ట్రోరల్ రోల్స్ లో పబ్లికేషన్ సమావేశము ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు చిరునామాలు ఫోటోల విషయంలో ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్తలుతీసుకోవాలి,మరణించిన వారు లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్ళిన వారి పేర్లను తొలగించేటప్పుడు క్షేత్రస్థాయిలో పక్కాగా విచారణ చేపట్టాలి,18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు,ఓటర్ జాబితాను వార్డుల వారీగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని,ఏవైనా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా స్వీకరించి పరిష్కరించాలని పేర్కొన్నారు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ,ఫిర్యాదులకు తావులేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు,ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్,ఎన్నికల విభాగం సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా సీతారామచంద్ర స్వామి వారి మాస కళ్యాణం



**సూర్యాపేట టౌన్, జనవరి 04, ప్రభాతవార్త**

:జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో ఆదివారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరీ సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర కార్యదర్శి నకిరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమా అశోక్, కుక్కడపు శ్రీను,వీరవెల్లి రామ్మూర్తి, చిత్తలూరి శ్రీధర్, కక్కిరేని విజయ్, షీలా శంకర్, రాజు, సంతోష్, బిక్షపతి, ప్రేమలత, లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్యాపేట టౌన్, జనవరి 04, ప్రభాతవార్త**

:వినియోగదారుల మన్ననలు పొందేలా ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్లు సేవలు అందించాలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీగ్రాండ్ బాంకెట్ హాల్ లో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెరడరేషన్ (టిపిఈటిఎఫ్) 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను వారు డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల రాజదానులకు మధ్యలో ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రం వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. నూతన గృహాలు నిర్మించుకునే వారికి ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు వారి అభిరుచులకు అనుగుణంగా సేవలు అందించాలన్నారు. టెక్నిషిన్లు విద్యుత్ పనులు నిర్వహించే క్రమంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సంఘం సభ్యులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. తమకు ఏమైన కష్టం వస్తే తమను సంప్రదిస్తే తమ వంతు సహాయం చేస్తామన్నారు. ఎలక్ట్రిషన్ టెక్నిషియన్లకు ఏ చిన్నపాటి కష్టం వచ్చిన తమను సంప్రదిస్తే తమకు, తమ సంఘానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, యువజన కాంగ్రెస్ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి రాజేష్ నాయక్, తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెరడేషన్ జిల్లా అధ్యక్షులు తోట శ్రవణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎస్ కె మహిముద్ అలీ, సలహాదారులు బరిశెట్టి శ్రీనివాస్, ఎస్ కె నబి, ప్రధాన కార్యదర్శి బరిశెట్టి సోమయ్య, సట్ల మధు, రమేష్, రవి, రాముము, జానయ్య, సత్యనారాయణ, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బెంగుళూర్ బేకరీ కి రూ 5000 ఫ్రెనాల్టీ

**.సూర్యాపేట, జనవరి 04, ప్రభాతవార్త:**

పట్టణం లోని పాత బస్టాండ్ ఎదురుగా గల బెంగళూర్ బేకరీ యాజమాన్యం వారు షావు లో అపరిశుభ్రత మరియు డేట్ ఎక్స్ పెయిర్ అయిన చాక్ లెట్స్ అమ్మడం వల్ల వొచ్చిన పిర్యాదు మున్సిపల్ కమీషనర్ సిఎచ్.హన్మంత రెడ్డి ఆదేశంల మేరకు మున్సిపల్ సిబ్బంది షాప్ ను పరిశీలన జరిపి రూ 5000/ పెనాల్టీ వేయడం జరిగింది అని మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యేనేపల్లి యాదగిరి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

చందూరు,జనవరి4,(ప్రభాతవార్త):



చందూరు కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామివారి దేవాలయ నిర్మాణం కోసం తన వంతు సహాయంగా పెండం వెంకన్న 51,116రూ పాయలను ఆదివారం దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ వారికి, వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లకాలం ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నానని అన్నారు. అదేవిధంగా దేవాలయ నిర్మాణం అత్యంత వేగంగా జరుగుతున్నదని ఆరు నెలలలోపు దేవాలయ నిర్మాణం పూర్తవుతుందని దీనికిగాను భక్తులు అత్యధిక విరాళాలు ఇచ్చి తోడ్పాటు అందించాలని కోరారు.

## మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా రాజునాయక్



కొండమల్లేపల్లి,జనవరి4,(ప్రభాతవార్త):

ఎట్టకేలకు కొండమల్లేపల్లి మండల సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడుగా రమావత్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 20గ్రామపంచాయతీల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సర్పంచ్‌లఫోరం అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా కేశ్యతండ గ్రామసర్పంచ్ రమావత్ రాజునాయక్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా చెన్నారం సర్పంచ్ రమావత్ తులసిరామ్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ శనివారం రాత్రి కొందరు నాయకులు కలిసి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుని ఎన్నుకోవడం సరికాదని అన్నారు. మండలంలోని సర్పంచ్ అభ్యర్థుల సమక్షంలో ఆదివారం ఈ ఎన్నిక జరిగిందని తెలిపారు. సర్పంచుల సమస్యలపై ఎమ్మెల్యే బాలునాయక్ ఆశీస్సులతో పరిష్కరించే విధంగా కృషి చేస్తానని, తనను అధ్యక్షునిగా ప్రతిపాదించిన కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి, సహకరించిన తోటి సర్పంచ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బోయినిశేఖర్, నేనావత్ కృష్ణ, మంతు నాయక్, అంగోత్ సుగుణ, సుమలత, శ్రీపతి తదితరులున్నారు.

## ద్విచక్ర వాహనదారునికి హెల్మెట్ తప్పనిసరి

కొండమల్లేపల్లి,జనవరి4,(ప్రభాతవార్త):



ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి అని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ బంకుల నిర్వాహకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ లేని వారికి పెట్రోలు నిరాకరించాలని ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనల వల్లనే ఎక్కువ జరుగుతున్నాయని దీన్ని నివారించేందుకు హెల్మెట్ వాడకం తప్పని సరి చేయాలని పెట్రోల్ బంకుల యజమానులకు సూచించారు. ఈ సమావేశంలో కొండమల్లేపల్లి తహసీల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బావిలో పడి యువకుడి మృతి

బచ్చన్నపేట, జనవరి 4 ప్రభాతవార్త



:ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంతో సహ వ్యవసాయ బావిలో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం సుంచనకోట గ్రామవద్ద గల చేర్యాల నుండి పడమటికేశ్వపూర్ కు వెళ్లె రహదారి పై చోటు చేసుకుంది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటికేశ్వపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ (30) ద్విచక్ర వాహనంతో పాటు వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు.

# సమస్యల వలయంలో తల్లాడ పంచాయితీ సిబ్బంది కొరత..

**కోతుల సమస్య, వెలగని వీధి దీపాలు..**

**సమస్యలపై దృష్టి సారించిన నూతన సర్పంచ్**

తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త







తల్లాడ మేజర్ పంచాయితీలో సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. ఓ వైపు నిధుల కొరత.. మరో వైపు పాలకవర్గం లేకపోవడంతో అధికారులు కూడా తమ పని తాము చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. జిల్లాలోనే మేజర్ పంచాయితీగా ఉన్న తల్లాడ పంచాయితీలో పారిశుద్ధ్య కార్యక్రమాల పనులు చేసేందుకు సిబ్బంది కొరత గ్రామంలో వీధి దీపాలు లేక కొన్ని రహదారులు అంధకారంలో ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయితీలకు నిధుల కొరత ఉండటంతో విద్యుత్ లైట్లు కూడా అప్పు ఇవ్వడం లేదు. ఈ పరిస్థితి మండల వ్యాప్తంగా ఉంది. అలాగే కోతుల బెడద తీవ్రంగా ఉంది.

పంచాయితీ అభివృద్ధి కంటే కోతులను పట్టించాలని పంచాయితీ ఎన్నికల్లో ప్రచారానికి వెళ్ళిన సర్పంచ్‌లను ప్రశ్నించగా గెలిచిన సర్పంచ్ తాను మొదటి ప్రాధాన్యత అవసరమైతే ప్రజల భాగస్వామ్యంతో సమస్య లేకుండా చేయిస్తానని హామి ఇచ్చారు. అలాగే పంచాయితీ పరిధిలో గాంధీనగర్ తండా, నారాయణపురం గ్రామాలు తల్లాడ పంచాయితీలో ఉండగా సీసీ రోడ్లు గత ప్రభుత్వ హయాంతో పాటు స్థానిక ఎమ్మెల్యే కూడా సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయడంతో రోడ్లు దాదాపు 70 శాతం పూర్తవ్వగా డ్రైనేజీలు చూద్దామన్నా కనిపించడం లేదు. ప్రధానంగా కేతినేని థియేటర్ నుండి బస్టాండ్ వరకు కొత్తగూడెం రోడ్డు నుంచి బస్టాండ్ వరకు డ్రైనేజీల లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు.

అలాగే తల్లాడ రింగ్‌రోడ్డు నుండి బస్టాండ్‌వైపు నీళ్ళు వెళ్ళాలంటే వెళ్ళే పరిస్థితి లేదు. నేషనల్ హైవే అధికారులు ఇటీవల అండర్ గ్రౌండ్ ద్వారా పైప్‌లు వేసి తరలించాలని చేసిన ఫలితం విఫలమైంది. అప్పట్లో ఎంపిడిఓ సురేష్‌బాబు, అప్పటి తహశీల్దార్ సురేష్‌కుమార్, ఈఓ ఎన్‌యుఎంవి కృష్ణారావులు వారిపై ఒత్తిడి తెచ్చిన సంబంధిత నేషనల్ హైవే ఏఈ పల్లిపాడు వరకు మరమ్మత్తులు చేసుకుంటూ వచ్చామని, త్వరలోనే తల్లాడలో చేస్తామని చెప్పి వత లేకుండా పోయారు. తల్లాడ టూ దేవరపల్లి రోడ్డు నేషనల్ హైవే పరిధిలో ఉండటంతో ఆర్‌అండ్‌బి పంచాయితీ రాజ్ అధికారులు ఏమీ చేయలేని నిస్సాహక స్థితిలో ఉన్నారు. దీంతో ఇటీవలే సర్పంచ్‌గా ఎన్నికైన పెరిక నాగేశ్వరరావు సమస్యలపై దృష్టి సారించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్పంచ్ స్వతాహాగా రాజకీయ నాయకుడు కాకపోయినా సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తిగా గుర్తింపు ఉంది. సర్పంచ్‌గా తన పరిధి తెలుసుకుని నిధులు సమీకరించి సమస్యలను గుర్తించి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. ముందు పంచాయితీలో పనిచేసే కార్మికుల వేతనాలు సాధారణ కూలీల కంటే దయనీయంగా ఉండటంతో ఆయన దానిపై ఉన్నతాధికారులతో చర్చించి వేతనాలు పెంచి పంచాయితీలో పట్టు సాధించడం కోసం చేస్తున్న కృషి ఫలించాలని ఆశిద్దాం.

## మూడు ఇసుక టిప్పర్లు పట్టివేత



తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నుండి ఖమ్మంకు అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక టిప్పర్లను ఎస్సై ఎన్. వెంకటకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. తెల్లవారుఝామున వాహనాలు గ్రీన్ ఫీల్డ్ హైవేపై అధికారుల కళ్ళు గప్పి, తల్లాడ మండలం, కేశవాపురం వద్దకు రాగానే సమాచారం అందుకున్న ఎస్సై వాటిని స్వాధీనం చేసుకుని ముగ్గురు డ్రైవర్లతోపాటు ఖమ్మంకు చెందిన స్మగ్లర్ సుమంత్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్. వెంకట కృష్ణ తెలిపారు. అనుమతుల్లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. గత ఐదు నెలల క్రితం కేశవాపురం వద్ద ఎస్సై టిప్పర్లను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే.

## నలుగిరి పై హైనా దాడి...

బచ్చన్నపేట, జనవరి 4 ప్రభాతవార్త



: బచ్చన్నపేట మండలం రామచంద్రపురం గ్రామంలో మేకలను కాస్తున్న కాపరులు పైసా బాల మల్లయ్య, చిమ్మ సాయిలు, ఒగ్గు కొండయ్య వీరికి సంబంధించిన మేకలపై హైనా దాడి కి ప్రయత్నించింది. అక్కడే ఉన్నా విరు బెదిరించేసరికి వీళ్ళపైకి దాడి చేసింది. హైనా దాడిలో వీపులో, చేతిపై, కాళ్ళపై గాయాలయ్యాయి. అలాగే అక్కడే ఉన్న ఇద్దరు పిల్లలపై దాడికి ప్రయత్నించగా వారు అరుపులు చేయడంతో హైనా అక్కడినుంచి పారిపోయింది. వారు వెంటనే బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొంది తిరిగి ఇంటికి వెళ్ళిపోయారు.

## హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి..



తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త

హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి అంటూ తల్లాడ పోలీస్‌లు హెల్మెట్‌తో ర్యాలీ నిర్వహించారు. ఇంఛార్జి ఏసిపి వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు తల్లాడ ఎస్సై ఎన్. వెంకట కృష్ణ ఆధ్వర్యంలో పోలీస్‌లు, రాజకీయ నాయకులు, స్టేషన్‌కు వచ్చిన వారితో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేసినప్పుడు అనుకోకుండా ప్రమాదం జరిగితే వారి ప్రాణాలు గాలిలో కలిసినట్లేనని ఎస్సై వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్, సిబ్బంది ఆంగోతు శ్రీను, నాయకులు జక్కంపూడి కిషోర్, ఎర్రి నరసింహారావు, కర్నాటి లక్ష్మారెడ్డి, షేక్ ఈసుబ్, బి. కుటుంబరావు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సర్పంచ్ పుస్తకాలు వితరణ



తల్లాడ, జనవరి 04, ప్రభాతవార్త

కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదినం సందర్భంగా లక్ష్మీపురం సర్పంచ్ ఇనపనూరి అచ్చమ్మ, ఉప సర్పంచ్ బండి బాల శౌరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను సన్మానించి, పిల్లలకు కావాల్సిన నోట్ పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు.